సంపుటం 11 సంచిక 279 స్థాపితము 1925 రిజిష్టరు H నెం 45

గోలకొండపత్రిక

హైదరాబాదు 20-10-1958 సోమవారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

వచ్చేమార్చినాటికి రాష్ట్రమంతా పంచాయితీలు

హైదరాబాదు, అక్టో 19: పంచాయితీ ఎన్నికల నిర్వహణలో తెలంగాణ పంచాయితీ ఆఫీసర్లకు 15 రోజుల శిక్షణ కోర్సు నిన్న ప్రారంభమైనది. సుమారు 120 మంది పంచాయితీ ఆఫీసర్లు అందు చేరారని స్థానికసంస్థల ఇన్స్పెక్టర్ జనరల్ టి. సింహాద్రి విలేఖరులతో అన్నారు. నిజామాబాద్, వరంగల్ లలో యిట్టి శిక్షణ తరగతులు లోగడ నిర్వహించబడినవి. వచ్చేసల మధ్యకాలంనుండి కొత్త పంచాయితీల ఏర్పాటు పని ప్రారంభమవుతుందట 1959 మార్చి మాసాంతానికి రాష్ట్రమంతటా పంచాయితీలుంటాయి.

తెలంగాణ గ్రామోద్యోగులకు అలవెన్సు

హైదరాబాద్, అక్టో 19: తెలంగాణ తొమ్మిది జిల్లాలలో గ్రామోద్యోగుల స్థానంలో అలవెన్సు అమలుజరిపిన రీతిగనే 1958 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మొత్తాన్ని తెలంగాణా అయా గ్రామోద్యోగులకు అందజేయాలని ప్రభుత్వం రెవిన్యూబోర్డును, కలక్టర్లను కోరింది. ప్రభుత్వ యీ చర్య గ్రామోద్యోగుల సన్మానాన్ని పొందినది. ఈ విషయమై తెలంగాణ గ్రామోద్యోగుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి తన కృతజ్ఞతలు తెలియజేసింది.

డాక్టర్ సంపూర్ణానంద్ మంత్రివర్గంపట్ల విశ్వాస ప్రకటన

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసులోని చీలికలకు స్వస్తి

గుప్తావర్గం వారి సవరణ ఉపసంహరణ

లక్నో, అక్టోబర్ 19

ఉత్తరప్రదేశ్‌లోని డా॥ సంపూర్ణానంద్ మంత్రివర్గంపై నేడు కాంగ్రెసుపార్టీ విశ్వాసాన్ని ప్రకటించినది.

ఈ సందర్భంలో ఒకఅధికారతీర్మానాన్ని ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు నేడు ఆమోదించినది. శ్రీ సి. బి. గుప్త నాయకత్వంలోగల భిన్నవాదుల వర్గం మంత్రివర్గాన్ని పునర్నిర్మించాలని సూచిస్తూ ప్రవేశపెట్టిన ఒక సవరణ ఉపసంహరించుకోబడింది.

చీలికలకు స్వస్తి

శ్రీ గుప్తా నాయకత్వంలోగల భిన్న వాదుల వర్గం అధికార తీర్మానానికి సవరణను ఉపసంహరించుకోవడంతో కొంతకాలంగా ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కమిటీలో గల చీలికలు తాత్కాలికంగా నేడు సర్దుబాటు అయినవి. ఇరువర్గాల బలాబలాల్ని తేల్చుకోడానికి ఓటింగ్ తీసుకొంటే కొన్ని విపరిణామాలు సంభవించి ఉండేవి. సంస్థాగత వ్యవహారాలలో భావప్రకటనా స్వాతంత్ర్యం యివ్వాలని గుప్తావర్గానికి చెందిన 9 మంది మంత్రివర్గసభ్యులు ముఖ్యమంత్రిని కోరగా, ఆయన నిరాకరించారు.

ఆసవరణ ఉపసంహరణతో మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించబడలేదు.

హోంమంత్రి పంత్, యు.పి.సి.సి అధ్యక్షుడు శ్రీ చతుర్భుజ్ శర్మ, డా॥ సంపూర్ణానంద్ ప్రభృతులు సమావేశంలో ప్రసంగిస్తూ పార్టీలో ఐక్యత ఉండాలన్నారు. ముందుగా సవరణను బలపరుస్తూ మాట్లాడిన శ్రీ గుప్తా 4 గంటల చర్చ అనంతరం వేదికపైకి వచ్చి సవరణను ఉపసంహరించుకోవాలని సభ్యుల్ని కోరారు. వెంటనే ప్రతిపాదకుడు శ్రీ గర్భారీలాల్ శర్మ సవరణను ఉపసంహరించుకొన్నారు. దానితో యు.పి. మంత్రివర్గం, పి.సి.సి లలో చీలికలు తప్పిపోయినవి.

(యు-పి-ఐ)

బందరు కళాశాల విద్యార్థుల సమ్మె విరమణ

డిమాండ్లకు మేనేజిమెంటు అంగీకారం

బందరు, అక్టో 19

కలెక్టరు జోక్యం వలన బందరు హిందూకళాశాల విద్యార్థుల సమ్మె మొన్న విరమింపబడింది.

గడచిన 9దినాలుగా బందరువిద్యార్థులు సమ్మెచేశారు. కలెక్టరు తనఇంట విద్యార్థి ప్రతినిధులు, కళాశాల యాజమాన్యం ప్రతినిధులు, తల్లిదండ్రుల ప్రతినిధులు, మునిసిపల్ అధ్యక్షులతో చర్చలు జరిపిన అనంతరం ఫీజు తగ్గింపునకు మేనేజిమెంటు అంగీకరించింది విద్యార్థినులకు వెయిటింగు రూమ్, త్రాగేనీరు, కాంటీన్ మున్నగునవి సౌకర్యాలు కల్పించడానికి కూడా కళాశాలఅధికారులుఅంగీకరించారట.

కమ్యూనిటీ అభివృద్ధిశాఖ అధికారులు 14వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులు. శాఖాధికారులతో సమావేశమై ద్వితీయ ప్రణాళికలోని పథకాల అభివృద్ధిని గురించి చర్చిస్తున్నప్పటి చిత్రం. చీఫ్ సెక్రటరీ పాయ్ అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం చే బోధన్ చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యం స్వీకరణ

బోధన్ ఆల్కహాలు ఫ్యాక్టరీ కూడా

రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవిద్యా సాగర్ చే నిర్వహణ

హైదరాబాద్, అక్టో 19

బోధన్‌లోని నిజాంచక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వీకరించినది. బోధన్‌లోని ఆల్కహాలు ఫ్యాక్టరీ యాజమాన్యాన్నికూడా ప్రభుత్వం స్వీకరించినది.

నిజాంచక్కెరఫ్యాక్టరీని యింతవరకూ హైదరాబాద్ కన్స్ట్రక్షన్ కంపెనీ నిర్వహించేది. మేనేజింగ్ ఏజంట్లయిన ప్రభుత్వ ప్రతినిధులుగా కంపెనీవారువ్యవహరించేవారు ఆల్కహాలు ఫ్యాక్టరీనికూడ కన్స్ట్రక్షన్ కంపెనీయే నిర్వహించేది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ నేడొక ప్రకటనలో అక్టోబర్ 16 నుండిచక్కెరఫ్యాక్టరీని 17 నుండి ఆల్కహాలు ఫ్యాక్టరీని తీసుకొన్నట్లు, పేర్కొన్నది. చక్కెర ఫ్యాక్టరీతో వ్యవహరించేవారంతా యికముందు సూటిగా ఆపరేటివ్ డైరెక్టర్‌తో వ్యవహరించాలని ఆప్రకటన పేర్కొన్నది. ఆపరేటివ్ డైరెక్టర్ మేనేజింగ్ ఏజంట్లు, కంపెనీ డైరెక్టర్ల బోర్డుకులోబడి పనిచేస్తారు.

ఆల్కహాలు ఫ్యాక్టరీ రాష్ట్రప్రభుత్వంక్రింద శ్రీ కె. ఐ. విద్యాసాగర్‌చే నిర్వహించబడుతుంది.

(యు. పి. ఐ)

అభివృద్ధిపథకాలకు ప్రజాసహకారం

ఢిల్లీలో అభివృద్ధి కమీషనర్ల సమావేశంలో పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబర్ 19

రాష్ట్రప్రభుత్వాల అభివృద్ధి కమీషనర్ల తరువాతి సమావేశం నవంబర్ 6, 7 తేదీలలో న్యూఢిల్లీలో జరుగుతుంది.

సమాజాభివృద్ధి బ్లాకులలో వ్యవసాయాభివృద్ధికి దోహదం చేసే మార్గాలు, అభివృద్ధిపథకాల అమలులో ప్రజాసహకారాన్ని పొందడాన్ని గురించి యీ సమావేశం చర్చలు జరుపుతుంది.

అమెరికా, రష్యాలచే అణుప్రయోగాలు

వాషింగ్టన్, అక్టోబర్ 19

సోవియట్ రష్యా అంటార్కిటిక్ ప్రాంతంలో మరో అణు ఆయుధాన్ని ప్రయోగించినది సెప్టెంబర్ 30వ తేదీన రష్యా అణుప్రయోగాల్ని తిరిగి ప్రారంభించినప్పటినుండి యింత పెద్ద ప్రయోగాన్ని యింతవరకూ జరపలేదని టోక్యో పరిశోధనా సంస్థ ప్రకటించినది.

అమెరికా ప్రయోగం

నిన్న నెవడా ప్రయోగ ప్రదేశంలో అమెరికాకూడ ఒక ప్రయోగాన్ని జరిపింది.

మాస్కోవద్ద విమాన ప్రమాదం

ప్రయాణీకులందరి మృతి

లండన్, అక్టో 19

ఒక సోవియట్ విమానం నిన్న మాస్కో సమీపంలో ప్రమాదానికి లోనుకాగా, అందున్న వారంతా చనిపోయారు. అందులో ఎంతమంది ఉన్నది తెలియరాలేదు. సాధారణముగా ఆ రష్యా 104 జెట్ విమానంలో 67 నుండి 80 వరకూ ప్రయాణీకులుంటారు. చనిపోయినవారిలో నలుగురు పోలాండు జర్మనీవారు.

శ్రీ యస్వీజోగారావు (ఆంధ్ర యూనివర్సిటీ) ప్రాసిన "పంచకళ్యాణి" కృతిసమర్పణోత్సవము

22వ తేదీ బుధవారం సాయంకాలం 5 న్నర గంటలకు శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో ఆంధ్ర రచయితల సంఘం ఆధ్వర్యాన జరుగుతుంది. కృతిపతి శ్రీ ఆర్.బి. రామ కృష్ణ రాజు (ఎం.ఎల్.ఏ), కాళోజి, దాశరథి, కేతవరపు రామకోటిశాస్త్రి ప్రసంగిస్తారు

పాక్ సంఘటనలు అతి తీవ్రమైనవి

భారతీయులకు శ్రీ రణదివే హెచ్చరిక: ప్రపంచ బ్యాంక్ అప్పివ్వడంలో విధించిన షరతుల్ని ఆమోదించరాదని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 19

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ కార్యదర్శులలో ఒకరైన శ్రీ బి. టి. రణదివే నేడిక్కడ సరోజినీదేవి హాలులో పౌరులసమావేశంలో ప్రసంగిస్తూ గోవా, నాగకొండలలోని పరిస్థితిదృష్ట్యా యిటీవలి పాకిస్థాన్ సంఘటనలు భారత ప్రజలకు తీవ్రమైన హెచ్చరికను చేస్తున్నవన్నారు.

పాకిస్థాన్ సంఘటనలు కనబడినంత తేలికయినవికాదని ఆయనన్నారు. కొందరు నమ్మినట్లు అవి అంతర్గత సంఘటనలుకూడ కావు. వాటివెనుక అమెరికా సామ్రాజ్యవాదుల "గుప్తహస్తం" తనకు కనబడుతున్నదని శ్రీ రణదివే అన్నారు.

సామ్రాజ్యవాదులు ఈజిప్టు, లెబనాన్, ఇరాక్ తదితర అరేబియా దేశాలలో సాధించలేకపోయిన దానిని పాకిస్థాన్‌లో సాధించారని ఆయనన్నారు.

మనదేశంలోకూడ అట్టిశక్తులున్నవని శ్రీ రణదివే భారత ప్రజలకు హెచ్చరిక చేశారు. ఆశక్తులుదేశాన్ని విచ్ఛిన్నం చేయాలనీ, మన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని మార్చుకొని అంగ్లో అమెరికా బ్లాక్‌లో చేరాలనీ ప్రయత్నిస్తున్నవి. అమెరికా సహాయముపై ఎక్కువగా ఆధారపడాలని పేర్కొంటున్నవి.

భారతదేశానికి అప్పివ్వడములో ప్రపంచ బ్యాంకు విధించిన షరతుల్ని ఆమోదించరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. వాటిని ఆమోదిస్తే మన దేశంలో సగం వలసతత్వం నిలిచి ఉన్నట్లే. వాటిని కొంతఅమోదించినా మన స్వతంత్ర ఆర్థిక విధానానికిదెబ్బే నని ఆయనన్నారు.

ప్రాదేశిక ప్రణాళికలో మార్పుల ఫలితంగా భారీ యంత్రాల ఉత్పత్తి ఫ్యాక్టరీలను విరమించుకోవలసి వస్తుందన్నారు.

కేరళలో సంఘటనలు

కేరళలో ప్రభుత్వాన్ని పడగొట్టాలని కాంగ్రెసు తదితర పార్టీలుప్రయత్నిస్తుండడాన్ని ఆయన తీవ్రముగా విమర్శించారు. కమ్యూనిస్టు ప్రభుత్వం ఐదేళ్ళు పనిచేస్తే కేరళలో ఏమి జరిగిందో దేశప్రజలందరికీ తెలుస్తుందని కాంగ్రెసు భయపడి ఆ ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నదని ఆయన ఆరోపించారు.

కేరళలోని కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని బలపర్చవలసిందిగా ఆయన దేశంలోని ప్రజాస్వామ్య పక్షాలన్నిటికీ విజ్ఞప్తి చేశారు. (యు.పి.ఐ)

తెలంగాణా ఉద్యోగుల గ్రీవెన్సెస్ కమిటీ

చేరిన 3931లో 3 వేల విజ్ఞాపనల పరిష్కారం

హైదరాబాద్, అక్టోబర్ 19

తెలంగాణ ఉద్యోగుల గ్రీవెన్సెస్ కమిటీకి అక్టోబర్ 8 లోగా చేరిన 3,931 కేసులలో సుమారు 3 వేల కేసులు పరిష్కరించబడినవి.

1958 జూన్ 1 వరకూ 3,829 దరఖాస్తులు వచ్చినవనీ, అదే విజ్ఞాపనల సమర్పణకు ఆఖరు తేదీ అనీ నేడొక పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది. కాని ఆ తేదీ తరువాత 102 విజ్ఞాపనలు కమిటీకి చేరినవి. ఇవికూడ స్వీకరించబడినవి.

అక్టోబర్ 8 తరువాత వచ్చిన విజ్ఞాపనలు— ఆలస్యంగా అందజేయడానికి తగు కారణాలు ఉంటేతప్ప— స్వీకరించబడవని ఆ ప్రకటనలో పేర్కొనబడింది

ధూల్పేటనుండి అక్రమ సారారవాణా

పోలీసులచే యిద్దరి అరెస్టు

హైదరాబాద్, అక్టోబర్ 19

ధూల్పేటనుండి నికింద్రాబాద్‌కు అక్రమసారాను రవాణా చేస్తున్న యిద్దరిని కవాడిగూడ పోలీసులు నిన్న అరెస్టుచేశారు.

వారు తమసైకిళ్ళకు పాలటిన్నులను కట్టుకొని, పాలమ్మేవారిగా వెడుతుండగా పోలీసులువచ్చి వారిని పరిశీలించి పాలటిన్నులలో 9 గ్యాలన్ల అక్రమసారా ఉండడాన్ని చూశారు. వారి నడుముకు బిగించిన సైకిల్ ట్యూబ్‌లలో కూడ సారాయిఉంది.

అధికారం లేకుండా ప్రేలుడు సామగ్రిని కలిగిఉన్న ఐదుగురిని కవాడిగూడా పోలీసులుఇన్స్పెక్టర్ వి. వి. డుంబె నాయకత్వంలో పట్టుకొని అరెస్టుచేశారు.

ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల భారత సేవక సమాజ కార్యకర్తల సమావేశం

అక్టోబరు 23 నుండి 27 వరకు కేంద్ర ప్లానింగు మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతన జరుగుతుంది.

వాఙ్మయ స్థాయి నందుకొన్న పత్రికా రచన చేసినవ్యక్తి

శ్రీ కుందూరి ఈశ్వరదత్తు షష్టిపూర్త్యుత్సవంలో కేంద్ర హోంమంత్రి శ్రీ పంత్ అభినందనలు

(ప్రా-వి)

న్యూఢిల్లీ, అక్టో 19

"శ్రీ కుందూరి ఈశ్వరదత్తు భావగంభీర్యం, విస్తృత సంస్కృతినార్జించిన వ్యక్తి. ఆయన పత్రికా రచన ఉన్నత స్థాయికి చెందినదేకాక వాఙ్మయం వంటిది" అని ప్రఖ్యాత పత్రికా రచయిత శ్రీ కుందూరి ఈశ్వరదత్తు షష్టిపూర్త్యుత్సవ సందర్భంగా అభినందన గ్రంథాన్ని సమర్పిస్తూ కేంద్ర హోంమంత్రి శ్రీ గోవిందవల్లభపంత్ ఉగ్గడించారు.

రాజధానీ నగరంలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో గత నెల 27వ తేదీన కుందూరి ఈశ్వరదత్తు షష్టిపూర్త్యుత్సవం జరిగింది. లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయన అయ్యంగార్, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి, పలువురు పార్లమెంటు సభ్యులు, నగర ప్రముఖులు హాజరయ్యారు.

శ్రీ ఎ. వి. రాజేశ్వరరావు, శ్రీ ఎం. వి. రమణారావుల సంపాదకత్వాన అభినందన గ్రంథం తయారు చేయబడింది. ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, శ్రీ మొరార్జీ దేశాయి, డా॥ సి. వి. రామన్ మున్నగువారు శుభాభినందనలు పంపారు. పలువురు గవర్నర్లు, రాయబారులు శ్రీ ఈశ్వరదత్తును అభినందిస్తూ వ్రాశారు. ప్రముఖ పత్రికా రచయిత శ్రీ కోటంరాజు రామారావు, శ్రీ డి. సి దాస్‌లు శ్రీ ఈశ్వరదత్తు ప్రతిభా విశేషాల్ని కొనియాడారు.

షష్టిపూర్త్యుత్సవ సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర హోంమంత్రి శ్రీ గోవిందవల్లభపంత్ అమోఘ ప్రజ్ఞతో శ్రీఈశ్వరదత్తు నిర్వహించిన "ట్వంటియత్ సెంచరీ" అను పత్రికను గురించి శ్లాఘించారు. ఆ రోజుల్లో ఆ పత్రిక ఎంతో ప్రభావపూరితంగా పనిచేసిందంటూ శ్రీ పంత్ సుస్పష్టమైన అవగాహనకు, నిష్పాక్షికోద్దేశ ప్రకటనకు ఆ పత్రిక ఎంతోపాటు పడిందనీ ఆ పత్రిక ఆగిపోయినా దాని సంపాదకుడైన శ్రీ ఈశ్వరదత్తు యీ 20వ శతాబ్దం అంతా జీవించాలని కోరుకున్నానని అన్నారు.

వ్యక్తిగతంగా శ్రీ ఈశ్వరదత్తు స్నేహపాత్రుడు ఆయన బహువిధ ప్రతిభా విశేషాలున్న వ్యక్తి. ఆయనలో హాస్యము, విజ్ఞానము మిళితమై ఉన్నాయి; విశాల దృక్పథం కలవాడాయన. విక్టోరియా లిటరిలిజంలో ఉన్న విశేషాలన్నీ ఆయన భావనలో కనిపిస్తాయి అని శ్రీ గోవిందవల్లభ పంత్ పేర్కొన్నారు.

శ్రీ ఈశ్వరదత్తు స్వయంగా రాజకీయ విముక్తి ఉద్యమంలో పాల్గొనకపోయినా తనరచనలద్వారా, పత్రికల ద్వారా ఎంతమందినో ఒకచోటికి చేర్చి, ఎన్నో సమస్యల్ని పరిష్కరించడానికి తోడ్పడ్డారని శ్రీ పంత్ అన్నారు. శ్రీ దత్తు దేశానికి చేసినసేవ అగణ్యమనీ మున్ముందు ఆయనసేవల అవసరత ఎంతైనా ఉందనీ ఆయన అన్నారు.

శ్రీ ఈశ్వరదత్తు ప్రసంగిస్తూ తన పట్ల వెల్లడింపబడిన ప్రశంసలకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ పంత్ యు. పి. లో ప్రజా జీవితాన్ని తీర్చిదిద్దడంలో శ్రీ చింతామణితో కలిసి పనిచేసిన నాటి దినాల్ని జ్ఞాపకంతెచ్చారు. అప్పటినుండి ఆయన ఎంతగానో అభివృద్ధికి వచ్చారు. ఈ నాడు మేరువులాగా నిల్చున్నారు. ఈప్రఖ్యాతమహానాయకుడు సమకాలీన జాతీయ చరిత్రలో సుశాశ్వత స్థానం సంపాదించారు. సాధారణంగా హోంశాఖ అంటే రాజకీయవాదుల కేంద్రమనీ అంటుంటారు. అది పొరబాటని శ్రీ పంత్ నిరూపించారు అని శ్రీ ఈశ్వరదత్తు శ్రీ పంత్‌ను అభినందిస్తూ ప్రసంగించారు.

శ్రీ పాలు. సి. పాడా (ఎం పి) సభారంభంలో స్వాగతోపన్యాసమిచ్చారు. శ్రీమతి యశోదా రెడ్డి (ఎం-పి) కృతజ్ఞతలు తెలిపారు.

కరాచీలో రేషనింగ్

సరకు అంతా అమ్మివేసి నట్లుచాలకొట్లపైబోర్డులు కొన్నికొట్ల మూసివేత

కరాచీ, అక్టోబర్ 19

కరాచీ అధికారులు నేడు నగరమంతటా వస్త్రం మున్నగు అత్యవసర వస్తువులపై రేషనింగ్ విధానాన్ని ప్రవేశపెట్టినారు. ఈవారంలో ప్రజలు ఎక్కువగా సరకులు కొనివేయడం వలన "నిల్వలన్నీ అయిపోయినవి" అనే బోర్డుల్ని కొట్లవారు వేలాడగట్టారు.

సరకులేక చాల షాపులు మూసివేశారు. నిత్యావసర వస్తువులు లభించే యితర షాపులముందు 'క్యూ' లో ప్రజలు నిలబడియున్నారు.

వ్యవసాయ పట్టుభద్రుల జీతాలను హెచ్చించాలి

అప్పుడే అధికోత్పత్తి సాధనకై వారు సంతృప్తికరంగా పని చేయగలరు

(మా స్టాఫ్ విలేఖరి)

హైదరాబాద్, అక్టో 19

ప్రస్తుతం తమ నివేదికను రూపొందిస్తున్న రాష్ట్రవేతనకమిటీ ఆంధ్ర, తెలంగాణ ఉద్యోగుల వేతనాల సమన్వయానికి అనుకూలంగా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. అలాంటప్పుడు వ్యవసాయ పట్టభద్రుల వేతనాల విషయమైకూడ కమిటీ తగు శ్రద్ధను తీసుకొనగలదని ఆశించబడుతున్నది.

కేంద్ర ప్రభుత్వం వానరెజిలెడ్ సాంకేతిక ఉద్యోగుల వేతనాల స్కేల్సును ఏనాడో ఏకీకృతం చేసింది. 1947 వరకూ రాష్ట్రంలోకూడ వ్యవసాయ, ఇంజనీరింగ్ పట్టభద్రుల వేతనాలలో అంత వ్యత్యాసం ఉండేదికాదని వ్యవసాయ పట్టభద్రులు పే కమిటీకి, మంత్రులకు సమర్పించిన మెమోరాండంలో పేర్కొన్నారు. తమకు రు. 240-450 స్కేలునివ్వాలని కోరారు. కాని అంత యివ్వడము ఎలాగూ సాధ్యపడదు గనుక, పే కమిటీ రు 175-380 స్కేలువైనా నిర్ణయించాలని కోరబడుతున్నది.

వ్యవసాయోత్పత్తిని అధికంచేయాలని ఉద్యమిస్తున్న నేటి సమయంలో వ్యవసాయ సిబ్బంది సంతృప్తితో ఉండటం అత్యవసరం. ఇతర సాంకేతిక ఉద్యోగులకంటె తాము తక్కువ అనే భావం వారిలో ఉండకుండా చేసినప్పుడే వారిలో సంతృప్తి ఉంటుంది. అప్పుడే వారు ఉత్సాహంతో పనిచేసి అధికాధికోత్పత్తి సాధనకుకృషిచేయగలుగుతారు.

పే కమిటీ యీవిషయమై బాగా పరిశీలించి కొందరుమంత్రులు హామీయిచ్చిన విధంగా వ్యవసాయ పట్టభద్రులకు న్యాయం చేకూర్చగలదని ఆశించబడుతున్నది.

ఆర్మూరు తాలూకాలో కిసాన్ సభ ప్రచారం

ఆర్మూర్, అక్టోబరు 18

కిసాన్ సభ ఆశయ ఆదర్శాలను ప్రచారంచేసి ఎక్కువమంది కిసాన్‌లను సభ్యులుగా చేర్పించడానికి సభలు, బుర్రకథల ద్వారా ఆర్మూరుతాలూకా గ్రామాలలో కిసాన్ సభ నిర్వాహకులు తీవ్ర ప్రచారం సాగిస్తున్నారు.

నేటి నుండి అమలులోకి వచ్చిన యీ రేషనింగ్ విధానం ప్రకారము పావువారు తాము ఎవరికి ఎంత సరకు అమ్మింది, వాటి ధరతో సహా నాల్గు యాలి.

ఢక్కాకు అయూబ్‌ఖాన్ రాక

చీఫ్ మార్షల్ లా అడ్మినిస్ట్రేటర్ జనరల్ అయూబ్ ఖాన్ రేపు సోమవారం మూడు రోజుల పర్యటనపై ఢక్కా వెళ్లగలరు. ఆయనవెంట ప్రధాన కార్యదర్శి అజీజ్ అహ్మద్ ఉంటారు ఆయన పరిపాలనా, ఆర్థికపరిస్థితులపై తూర్పు పాకిస్తాన్ మార్షల్ లా అడ్మినిస్ట్రేటర్ తదితర అధికారులతో చర్చలు జరుపుతారు.

పన్నుల బకాయిలు

రు 9 లక్షల వరకూ పన్నులు బకాయిపడిన 500 మంది జాబితాను చిటగాంగ్ మునిసిపాలిటీ మార్షల్ లా అడ్మినిస్ట్రేటర్‌కు సమర్పించినది ఈ వెలాఖరులోగా బకాయిల్ని చెల్లించకుంటే పరిశీలన కఠిన శిక్ష విధించబడుతుందని ఉత్తర్వు చేయబడింది

మాలీకపమంత్రి యూసుఫ్ మహ్మద్ జాబితా పిటిషన్‌ను సెలెక్టర్ కోర్టు నిరాకరించినది.

రామ్‌డ్రెసెస్ ★ ★ ★ ★ రామ్‌డ్రెసెస్

రామ్‌డ్రెసెస్

ప్రఖ్యాతి చెందిన

రాందయాల్ సేడ్‌మల్ కం. వారిచే ప్రవేశపెట్టబడినది,

అందము, ఆకర్షణ, మన్నిక, తగిన సైజులకు తయారుచేయువారు:

ఎస్. బి. రామ్ & సన్స్

టుబాకోబజార్, సికింద్రాబాద్.

ఫోన్స్:- ఆఫీసు:- 6951- ఫ్యాక్టరీ:- 3102.

సేల్స్ & షోరూమ్

సుల్తాన్‌బజార్ (కాస్) హైదరాబాద్:-

* లభించు కేంద్రములు *

సిద్ధంబర్ బజార్, హైదరాబాద్. } బద్రిప్రసాద్ జ్యోతిప్రసాద్

జగిత్యాల్ — బాశెట్టి నరసింగం

నల్గొండ — టి. మల్లయ్య, పిచ్చయ్య

కరీంనగర్ — కృష్ణా రెడిమేడ్ క్లాత్‌స్టోర్స్

వనపర్తి — అక్కల గోపన్న గౌడు

మిర్యాలగూడ — పాండురంగ క్లాత్‌స్టోర్స్

జనగామ — సుధాకర్ స్టోర్స్

* * * * * *

(A. A) ★ రామ్‌డ్రెసెస్ ★ ★ రామ్‌డ్రెసెస్ ★

దసరా అండ్ దీపావళి అమ్మకము

ప్రత్యేకముగా నూతన స్టాకు వచ్చినది



(A. A)

23వ తేదీ ఉదయం పతాకవందన ఎ. ఐ. సి. సి. సెషన్ ప్రారంభం

కార్యక్రమ వివరాలు

శ్రీ అతుల్యఘోష్, డా॥ బి- సి- రాయ్, శ్రీ సుఖాడియాలు మాత్రం రావడం లేదట

హైదరాబాద్, అక్టో 19

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్, అమెరికాకు వెళ్ళిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి.సి. రాయ్, అసెంబ్లీ సమావేశాల్లో వాగ్వివాదాల్ని ఉన్న రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియాలు తప్ప మిగిలిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, ముఖ్యమంత్రులందరూ ఎ.ఐ.సి.సి. సెషన్లకు వస్తున్నారు. ప్రధాని శ్రీ నెహ్రూ అక్టోబరు 23 న సాయింత్రం హైదరాబాద్ చేరుకుంటారు, తిరిగి 27 ఉదయం ఢిల్లీ వెళ్తారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్, ఇద్దరు ప్రధాన కార్యదర్శులు సాదిఖలీ, తాఖ్‌మల్ జైన్‌లు. 23 వ తేదినే విమానంలో యిక్కడికి వస్తున్నారు. శ్రీ ఢేబర్ మాత్రం 27 న విమానంలో బొంబాయి వెళ్తారు.

ఎ.ఐ.సి.సి. కార్యక్రమం

ఆలిండియా కాంగ్రెసు కమిటీ కార్యక్రమాలు 24 వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రకాశం నగర్‌లో పతాకోత్సవంతో ప్రారంభమౌతాయి. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ పతాక వందనం చేస్తారు. పతాక వందనోత్సవానంతరం కాంగ్రెసు అధ్యక్షుని తాత్కాలిక వసతి ప్రదేశమగు "పేమపర్వత"లో కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

అందరూ హైదరాబాద్‌కు బయలుదేరేలోగా ఢిల్లీలో కాంగ్రెసు కార్యవర్గం సమావేశం కావడం లేదు. ఇక్కడనే కార్యవర్గం ఎ ఐ. సి. సి. సమావేశంలో ప్రతిపాదింపబడే తీర్మానాల్ని పరిష్కరిస్తుంది. అనేక అధికార తీర్మానాలుకూడా కార్యవర్గంచే పరిశీలింపబడగలవని తెలుస్తున్నది. కాంగ్రెసు అధ్యక్షుడి ఆగమనం తరువాతనే నిర్దిష్ట కార్యక్రమం అజెండా నిర్ణయింపబడుతాయి.

భూసంస్కరణలు, కేరళ పరిస్థితి, ఆహార తీవ్రత మున్నగు అంశాలపై నిర్ణయాలు తీసుకోడం సంభవించగలదు కాబట్టి యీ ఎ ఐ సి సి. సమావేశాలకు ప్రాధాన్యం లభిస్తుంది. బర్మా పాకిస్తాన్ లలో ఏర్పడిన మార్పుల దృష్ట్యా ఒక విదేశాంగ వ్యవహారాల తీర్మానం తప్పని సరిగా ఉంటుందని భావించబడుతున్నది.

రవాణా సౌకర్యాలు

ఈ వేళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ రవాణా ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని చెప్పారు. 600 మంది ప్రయాణం చేయడానికి పీలైనన్ని బోగీలతో ఒక ప్రత్యేక రైలు కర్నూలునుండి 23 వ తేదీరాత్రి 11 గంటలకు బయలుదేరి 24 ఉదయం 7 గంటలకు కాచిగూడా చేరుతుంది. అనంతపూర్, కడప, చిత్తూరు జిల్లాల వారందరూ కూడా యీ ప్రత్యేక రైలునే వినియోగించుకుంటారు.

అక్టోబరు 23 తర్వాత హైదరాబాద్‌కు వచ్చే రైళ్ళన్నింటికీ ప్రత్యేకంగా అదనపు బోగీలు తగిలించాల్సిందిగా రైల్వే అధికారుల్ని ఆహ్వాన సంఘం కోరినట్లు శ్రీ పి. రంగారెడ్డి వెల్లడించారు.

ఇంతేకాక అన్ని తెలంగాణ జిల్లాలనుండి, గుంటూరు, విజయవాడలనుండి ప్రత్యేక బస్సుల్ని నడపడానికి ఆర్.టి.సి వారు అంగీకరించారని ఆయన చెప్పారు. రద్దీ ఉన్నట్లయితే అనువుగా ఉండేందుకు ఆయా కేంద్రాల్లో అదనపు బస్సుల్ని కూడా నిలుపుతున్నారట.

అలాగే జంటనగరాలలో కూడా వివిధప్రాంతాలనుండి ప్రకాశంనగర్‌కు ప్రత్యేకబస్సులు నడుస్తాయని ఎ.ఐ.సి.సి. సభ్యుల శిబిరాలు వర్కర్ల శిబిరాలనుండి కూడా ప్రత్యేక బస్సులుంటాయనీ ఆయన తెలిపారు.

ఆహ్వానసంఘ అధ్యక్షుడుగా ఉన్న శ్రీ పిడతల రంగారెడ్డి ఆహ్వానసంఘ సభ్యులకు, విరాళాలిచ్చిన పెద్దలకు 21 వ తేదీ మధ్యాహ్నం బాడ్జీలు, పాస్‌లు ఇవ్వబడుతాయనీ, ప్రకాశం నగర్‌లోనే వాటి నుండే ప్రేక్షకులు టికెట్లు అమ్ముతారనీ అన్నారు.

ప్రకాశంనగర్‌కు 22 వ తేదీ ఉదయము రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిలాంఛనప్రాయంగా పాతరం జోత్సవం జరుపుతారు.

ఆంధ్ర శ్రీ

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటి 22 వ తేదీనుండి "ఆంధ్ర శ్రీ" అను తెలుగు వారపత్రికను ప్రారంభిస్తున్నది దీనికి పి-సి-సి- కార్యదర్శి శ్రీ పి వెంకటరావు సంపాదకులుగా ఉంటారు. ఈ వారపత్రికకు ఆర్థిక సహాయంకోసం ఇతర దేశాలకు పానిన కాజాలదనీతనపరువుప్రతిష్ఠల్ని నిలుపుకోగలదని శ్రీరఘురామయ్య అన్నారు

కాలేజీపద్ద ఆయనకు ఘనస్వాగతం ఇవ్వబడింది.(యు పి ఐ)

ప్రతిజిల్లాలో భూసంస్కరణల చర్చాగోష్ఠి

నిర్వహించేందుకు విజయవాడ సభలో కమిటీ ఏర్పాటు

విజయవాడ, అక్టోబర్ 19

విజయవాడలో సర్వోదయ కార్యకర్తలచే ఏర్పాటు చేయబడిన భూసంస్కరణల చర్చాగోష్ఠి యీనెల 15 వ తేదీన జరిగింది. వివిధ పక్షాలకు చెందిన 50 మంది ప్రముఖులు భూదానోద్యమ కార్యకర్త శ్రీ ఉమ్మెత్తల కేశవరావుఅధ్యక్షతన జరిగిన యీ గోష్ఠిలో పాల్గొన్నారు గోష్ఠిలో ఆమోదించబడిన తీర్మానము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ప్రతిపాదించబడిన భూకమతాల గరిష్ట పరిమిత బిల్లు వివిధ కారణాలవల్ల సమర్థనీయంకాదనీ భూమి సంఘపరం కానిదే, గ్రామపరంకానిదే, దేశంలోని దారిద్ర్యం, నిరుద్యోగం నిర్మూలించబడవనీ భూసమస్య అంతిమ పరిష్కారం కాదనీ పేర్కొనబడింది. ప్రస్తుతం తెలంగాణాలో అమలులోనున్న హైదరాబాద్ కౌల్దారుల, వ్యవసాయ భూముల చట్టాన్ని దృష్టియందుంచుకొని కనీసం అసంస్కరణలను తగు సవరణలతో ఆంధ్రప్రదేశ్ కంతటికి విస్తరింపజేయుటకు, అందుకు ప్రజాభిప్రాయాన్ని సమీకరించుటకు అవసరమైన చర్యలు తీసుకొనుటకుఇటువంటి చర్చాగోష్ఠులు ఇతర జిల్లాలలోకూడ జరుపాలని అభిప్రాయపడ్డారు కూడా ఈచర్చాగోష్ఠుల నిర్వహణకై యీ దిగువ వారితో ఒక ఉపసంఘం ఏర్పాటైంది:

ఉమ్మెత్తల కేశవరావు, గోపరాజు రామచందర్ రావు, సాధుసుబ్రహ్మణ్యం, ప్రభాకర్ జీ, డా॥ వెంపటి సూర్యనారాయణ, బాల్ చంద్ర(శ్రీనివాసరావు, డా॥ టి వియన్. చలపతిరావు, వేముల కూర్మయ్య, గడ్డం సన్యాసిరావు, వావిలాల గోపాలకృష్ణయ్య (కన్వీనరు), పిల్లలమర్రి వెంకటేశ్వర్లు చలసాని వాసుదేవరావు, గుంటూరు బాపనయ్య, ఉద్దరాజు రామం, గుత్తా రాజారావు, శాట్టం శ్రీరామమూర్తి, చక్రధర్, పత్తి శేషయ్య, మాదల వీరభద్రరావు. (ఎ.పి)

మూడువారాలలో బ్రిటిష్ సైన్యాల ఉపసంహరణ

లండన్, అక్టోబర్ 19

జోర్డాన్‌నుండి బ్రిటిష్ సైన్యాల ఉపసంహరణ సోమవారంనుండి మొదలయి మూడువారాలలోగా పూర్తికాగలదని బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రకటన ఒకటి తెల్పుచున్నది.

కేరళ టీ తోటల్లో 25 నుండి జనరల్ సమ్మె

కార్మికమంత్రి ఒక వర్గాన్ని బలపరుస్తున్నట్లు ఆరోపణ

త్రివేండ్రం, అక్టో 19

కేరళ ప్లాంటేషన్స్‌కు చెందిన అన్ని ట్రేడ్ యూనియన్లు అక్టోబరు 25 న సాధారణసమ్మె జరుపాలని నిర్ణయించాయి

ఈ జనరల్ సమ్మె ఉద్యమంలో ఐ.ఎన్ టి యు సి, ఎ ఐ. టి. యు సి, హెచ్ ఎం.ఎస్,యునైటెడ్ ట్రేడ్ కాంగ్రెస్ మున్నగు సంస్థలన్నీ పాల్గొంటున్నాయి.

ఎగువ రేంజి ప్లాంటేషన్స్‌లో ఎ. ఐ. టి. యు, సి అధీనంలోని వర్కర్లను కేరళ కార్మికమంత్రి శ్రీ టి వి. థామస్ బలపరుస్తున్నట్లు కేరళ ప్లాంట్స్ అసోసియేషన్ వారు ఆరోపించారు.

ప్లాంటేషన్స్‌లో సమ్మె ప్రారంభమై 15 దినాలైనప్పటికీ ఈ కార్మిక వివాదాన్ని కన్సిలియేషన్‌కు పంపడానికి కేరళప్రభుత్వం శ్రద్ధవహించలేదని కూడా వారన్నారు.

తేయాకు కోతకు అవకాశం రానందున విదేశీ మారక ద్రవ్యరూపంలో యిప్పటికి 20 లక్షలు నష్టం వచ్చినట్లు తోటల యజమానులు అన్నారు. (యు.పి ఐ)

దుబ్బాక చేనేత సహకార సంఘం

నవమ వార్షిక మహాసభ వివరాలు

దుబ్బాక, అక్టో 19

దుబ్బాక చేనేత సహకార సంఘ "నవమ వార్షిక మహాసభ" 18 వ తేదీన శ్రీ శంకర్ రావు (బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్) సహకార పతాకారోహణముతో ప్రారంభమైంది.

(శ్రీ) అల్లి రాజారాం మూర్తి (జోనల్ ఆఫీసర్ నిజామాబాద)సభా ప్రారంభం కావించారు. ఈ సభకు సంఘాధ్యక్షులైన శ్రీ కె. రాజయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ రాజారాంమూర్తి సభను ప్రారంభిస్తూ పూర్వ కాలములో మన దేశములో తయారైన వస్త్రాలకు యితర ఖండాలలో యెంతో గౌరవముండెడిదనీ ప్రపంచములో యేమూలలోని ప్రజలు కన్నులు తెరవక మునుపే మనదేశములో ఉల్లి పొరకలకంటే మించిన సన్నని వస్త్రాలు తయారైనాయనీ ఆ నాటి ప్రజలు అగ్గిపెట్టెలలో మడత పెట్టేటంత సన్నని చీరలు యితర దేశములకు యెగుమతి చేశారనీ వారు వాటిని యెత్తుకు యెత్తు బంగారముతో తూచి ఖరీదు చేసేవారనీ అన్నారు.

మిల్లులలోవస్త్రోత్పత్తి పెరగటము వల్లను, పన్నుత్వము మిల్లు వస్త్రాలపై సేల్స్ టాక్స్ రద్దుపరచటము వల్లను, నూలుపైన రెండు సార్లు పన్ను విధించటము వల్లను; రంగులు, రసాయనములు. యితర ముడి సరుకులపై అమ్మిరప్పుడల్లా పన్ను విధించడము వల్లను; రంగుల, రసాయనముల ధరలు విపరీతంగా పెరగటమువల్లను, చేనేత పరిశ్రమకు గొడ్డలి పెట్టుగా పరిణమించి నట్లాయన వివరించారు

ప్రారంభమునుండి చేనేత పరిశ్రమకు చీరలు, ధోవతులు కేటాయించాలి అని ఆందోళన చేయుచునే యున్నాము. కాని ప్రభుత్వము అట్టి ఆశయాన్ని అమలు జరుపక సబ్సిడీ, గ్రాంటులు, అప్పులు, ఎన్నోరకాల యితర సహాయాలను తలపెట్టుచూ; సహాయమునకు అట్టి సహాయాలను అమలు జరుపక, ప్రాథమిక సంఘాలకు అనేక యిక్కట్టులు యేర్పడుచున్నవని ఆయన అన్నారు.

తరువాత శ్రీ టి. బాలరాజం (కార్యదర్శి) గత సంవత్సరము నివేదిక, బడ్జెటు సమర్పించారు.

చేనేత పరిశ్రమకు చీరలు ధోవతులు కేటాయించాలనీ ప్రభుత్వము రిజర్వు బ్యాంక్‌లోనులు సత్వరంగా సంఘాలకు యిప్పించాలనీ యీలోనులు లభించునంత వరకు నెస్సుఫండులోనులు తిరిగి చెల్లించుటకు వత్తిడి చేయవద్దనీ,సంఘాలకు చాలా కాలము నుండి రావలసి ఉన్న రిబేటుడబ్బు సత్వరంగా ఇవ్వబడాలనీ ఉత్పత్తితో బాటు పారిశ్రామికుల వద్ద ఖరీదు చేయు గుడ్డలపైన కూడా రిబేటు ఇవ్వాలనీ 1955 సం॥ ప్రభుత్వము స్కీము ప్రకారము జమఅయిన సింకింగ్ ఫండ్‌కు సమానమైన గ్రాంటును ప్రభుత్వము యివ్వాలనీ కోరుతూ తీర్మానించ బడింది

తరువాత జరిగిన ఎన్నికల్లో యీ దిగువవారు ఎన్నికయ్యారు:

అధ్యక్షులు:- కైరంకొండ రాజయ్య, ఉపాధ్యక్షులు.- మంతూరి బాలయ్య, కార్యదర్శి:- తుమ్మ బాలరాజు, కోశాధికారి:- శ్రీ వడ్లకొండ మల్లయ్య, మరి యేడుగురు కార్యవర్గ సభ్యులు.

పాకిస్తాన్ లో భూ సంస్కరణల కమిషన్

కాశ్మీర్ వ్యవహారాల సలహాదారు పదవిరద్దు

కరాచీ, అక్టో 19

పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న భూసంస్కరణల కమిషన్‌ను ఏర్పాటుచేస్తూ ఒక ప్రకటన చేసింది. పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ అధ్యక్షతన నిర్వహింపబడే యీ కమిషన్‌లో 7 గురు సభ్యులుంటారు.

సాధ్యమైనంత త్వరలో నివేదిక సమర్పించాల్సిందిగా పాకిస్తాన్ భూసంస్కరణల కమిషన్‌కు ఆదేశం ఇవ్వబడింది.

భూమి యాజమాన్యం, కౌలుదారీ విధానం, అధికోత్పత్తి, రక్షిత కౌలు పద్ధతి మున్నగు అంశాలపై సిఫార్సులు చేయాల్సిందిగా కూడా యీ కమిషన్ కోరబడింది.

మార్షల్ లా చీఫ్ అడ్మినిస్ట్రేటర్ సలహాపై పాకిస్తాన్ అధ్యక్షుడుఇస్కిందర్ మీర్జా పరిపాలనా యంత్రాంగంలో తక్షణం అమలు జరుపబడేట్లు అనేక మార్పులు తెచ్చాడు ఈ మార్పుల ప్రకారం అనేక మంత్రిత్వ శాఖల్లో పదవులు మారాయి. కాశ్మీర్ వ్యవహారాల సలహాదారు పదవి రద్దు చేయబడింది. జాతీయ ప్లానింగ్ బోర్డు పేరును పాకిస్తాన్ ప్లానింగ్ కమిషన్ గా మార్చారు.

కరాచీలో వ్యాపారస్తులు దాచి ఉంచబడిన ధాన్యం ఇతర వస్తువుల స్టాకులు బయటపెట్టడానికి ఇవ్వబడిన గడువు మరో ఐదు దినాలు పొడిగించబడింది.

పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం ఒక మాదిరిగా ఆహార మండలాల్ని ప్రకటించింది ఈ మండలాలనుండి బయటికి ఎవరుగాని ఒకేసారి ఐదుసేర్లకన్న ఎక్కువ ధాన్యాన్ని పంపించే వీలు లేదు

తరువాత ఏమాత్రం అంటువ్యాధులు ప్రబలినా అది ఆయా ప్రాంతాల ఆరోగ్యాధికారుల అసామర్థ్యం క్రింద ప్రభుత్వం జమకట్టగలదు కాబట్టి జాగ్రత్త వహించాల్సిందిగా పశ్చిమ పాకిస్తాన్ మార్షల్ లా అడ్మినిస్ట్రేటర్ ఒక హెచ్చరిక చేశాడు. ఆసుపత్రిలో చేర్చుకోబడవలసిన రోగిఉంటే పడకలులేవని గాని మరే కారణం చూపిగాని నిరాకరించరాదనీ అదనపు ఏర్పాట్లుచేయాలనీ ఆదేశించారు ప్రజలపట్ల మర్యాదాగా వైద్యశాఖవారు మెలగాలనికూడా తెలుపబడింది.

డా॥ ప్రసాద్, నెహ్రూలు పదవులు విడిచిరావాలి

నిర్వాణజాతిని మేల్కొలుపాలని శ్రీజయప్రకాశ్

న్యూఢిల్లీ, అక్టోబరు 19

దేశంలోని అగ్రనాయకులు రాష్ట్రపతి ప్రధానిసైతం తమపదవుల్ని విడిచి వచ్చి దేశంలో మొద్దునిద్దర పోతున్న 37 కోట్ల ప్రజానీకాన్ని జాగృతపరిచేందుకు కృషిచేయాలనిసర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న అన్నారు. అగ్రనాయకులు అలా సమాజంలోపనిచేసి దేశపునర్నిర్మాణ కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనేట్లు చేయాలని ఆయనకోరారు.

నాయకులు ప్రజలమధ్యకు వచ్చి వాళ్లతో కలసిమెలసి ప్రవర్తించివారికి మార్గదర్శకులుగాఉంటేతప్ప నిర్మాణ కార్యక్రమాల్లో ప్రజలు సహకరించి పాల్గొనే అవకాశం లేదని శ్రీజయప్రకాశ్ పేర్కొన్నారు.

ఆయన రాష్ట్రపతి డా॥ ప్రసాద్‌ను కలుశారు, ప్రధానినెహ్రూను నేడు కలుస్తున్నారు.

అష్టావధాన సభ

హైదరాబాద్, అక్టో 19

న్యూఎైన్సు కళాశాల తెలుగుసారస్వత సమితి ఆధ్వర్యాన యీ నెల 15వ తేదీనాడు బాలబ్రహ్మకవి అష్టావధానము జరిగినది. సభకు శ్రీ మేడిపల్లి లక్ష్మీకాంతం అధ్యక్షత వహించారు. పృచ్ఛకులుగా శ్రీయుతులు వేటూరి ఆనందమూర్తి.ఎల్.వి. కృష్ణమూర్తి. అబ్బరాజు వెంకటరామయ్య, కాళా శివరామకృష్ణశాస్త్రి, వి. వి. చారి, భాస్కరరావు, మాధవశర్మ, విశ్వనాథం వేంచేశారు

సమితి అధ్యక్షులు శ్రీ జి. రామకృష్ణ స్వాగతం చెప్పారు. సమితి కార్యదర్శి శ్రీ కె. దయానంద్ కృతజ్ఞతలర్పించారు.

.....

రాష్ట్ర కేంద్రగ్రంథాలయం

1958 సెప్టెంబరునెలలో ప్రభుత్వం కేంద్ర గ్రంథాలయంలో పాఠకుల సంఖ్య 2184; యిచ్చిన పుస్తకాల సంఖ్య 13454- బాలవిభాగంలో పాఠకుల సంఖ్య 1700- సభ్యుల సంఖ్య 1136, వారికి యిచ్చిన పుస్తకాలు 3701.

ఖమ్మం తాలూకాలో తక్కావీ బకాయాలు

1959 జనవరివరకు వసూళ్ళను ఆపాలనీ అభ్యర్థన

హైదరాబాద్, అక్టోబర్ 18

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ ఎం.ఎల్.ఎ. నాయకత్వాన రెవెన్యూమంత్రి కళా వెంకటరావు గారిని ఖమ్మంతాలూకా ప్రతినిధివర్గం ఒకటి కలసి ఆతాలూకాలో తక్కావీ బకాయాల వసూలును ఆపవలసినదిగా కోరినది.

ఈప్రతినిధివర్గంలో నేలకొండపల్లి పంచాయత్ అధ్యక్షులు సత్యనారాయణ, అనంతరామయ్య, సత్యంగారలు కలరు.

రెవెన్యూ అధికారులు తక్కావీ బకాయాల వసూలు పనిని ఇప్పటి నుండే ప్రారంభించారని, రైతులు ప్రస్తుతం వానిని చెల్లించేస్థితిలో లేరని వంటలు ఇంకాకోయబడలేదు కావున అవి చేతికి అందేవరకు అనగా 1959 జనవరివరకు వీని వసూళ్ళ ఆపడం సముచితమని ఈప్రతినిధివర్గం నివేదించినది.

ప్రభుత్వం ఆరు వార్షికవాటాలలో గాక ఈబకాయాల పన్నెండు అర్ధవార్షిక వాటాలలో వసూలుచేయాలని గూడా కోరబడినది.

ఇదేప్రతినిధివర్గం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు పిడతల రంగారెడ్డిగారిని గూడాకలసినది.

——

శ్రీ నంబూద్రిపాడ్ రాజీనామా ఇవ్వాలి

గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

తెనాలి, అక్టో 19

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాదు వరంద్రపల్లి సంఘటన విషయములో పత్రికా ప్రకటన చేయుటలో తన బాధ్యతను విస్మరించి వ్రాసిన విషయమున కోర్టు ధిక్కరణ నేరము నారోపింపబడగా శ్రీ నంబూద్రిపాదు ప్రత్యక్షముగా కోర్టువారి యెదుటహాజరై తానుచేసిన నేరమును ఒప్పుకుంటూ వాఙ్మూలమేగాక వాత పూర్వకముగా కూడా క్షమించవలయునని కోర్టువారిని అర్థించడం, కోర్టు క్షమించటం మున్నగు సంఘటనపై గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ రావిపాటి అంజనేయులు ఒక ప్రకటన గావించుచూ శ్రీ నంబూద్రిపాద్ తాను బాధ్యత గల పదవిలోఉండి అక్రమంగా ప్రవర్తించినందున రాజీనామా ఇవ్వాలని కోరారు. ఒక ప్రధానమైన పదవి యందుండి తప్పుచేసినప్పుడు తానా పదవినుండి యెట్టిఅల్లరిలేకుండా తప్పుకొనుట వివేకవంతుల లక్షణము అని పేర్కొంటూ ఆయన శ్రీ టి. టి. కృష్ణమాచారి వ్యవహారమును ఉదాహరించారు. శ్రీ కృష్ణమాచారి వెన్వెంటనే రాజీనామా యివ్వాలంటూ పెద్దపెట్టున ప్రచారము చేసిన వారే ఈ నాడు తమ నాయకుని విషయములో నోరు మెదపక కూర్చుండుటలో అంతరార్థ గ్రాహ్యం గాకున్నదని ఆయన అన్నారు

.....

అల్జీరియా ప్రభుత్వానికి అరబ్ లీగ్ సహాయం

కైరో, అక్టోబర్ 19

ప్రస్తుతం కైరోనుండి నిర్వహింపబడుతున్న తాత్కాలిక అల్జీరియా ప్రభుత్వానికి సహాయంగా 12 మిలియన్ డాలర్లుఇవ్వడానికిఅరబ్ లీగ్ నిర్ణయించింది. తక్షణమే అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వపు బడ్జెట్ అవసరాలు ఆరుకోడానికిగాను సభ్య రాజ్యాలు 8 మిలియన్ పౌండు అందజేయాల్సిందిగా కూడా అరబ్ లీగ్ కోరింది.

——

బీడీకార్మికులపై లాఠీచార్జి

7 గురికి గాయాలు

నిజామాబాద్, అక్టోబర్ 19

శివాజి బీడీ ఫ్యాక్టరీముందు సత్యాగ్రహంచేయడానికై గుమిగూడిన కార్మికురాండ్రను చెదరగొట్టడానికై పోలీసులు లాఠీచార్జీచేయగా దాదాపు ఏడుగురు గాయపడినారు. వీరంతా ఆస్పత్రిలో చేర్చబడినారు.

దసరా పండుగ సందర్భమున
సుగంధ పరిమళ ద్రవ్యములు కొనండి.

బ్రాంచీలు:-
అఫ్‌జల్‌గంజ్ - ఫోన్ నెం: 5027.
మోజంజాహి మార్కెట్ - ఫోన్ నెం: 5076.
హనుమకొండ (వరంగల్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ & ట్రయినింగ్

డిప్లామా పరీక్షలకు ప్రయివేట్ అభ్యర్థుల ప్రవేశము

ప్రకటన

స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ & ట్రయినింగ్ (ఆంధ్రప్రదేశ్) హైదరాబాద్-దక్కన్,వారిచే నిర్వహింపబడు డిప్లామాపరీక్షలకు హాజరగునట్టివారు సంబంధించిన వ్యాపారములో 10 సంవత్సరముల అనుభవము గలిగియున్న ప్రయివేట్ అభ్యర్థులకు కాకినాడ ఆంధ్రపాలిటెక్నిక్ నందు 1958 డిశంబర్ 9 తేదీనుండి ప్రవేశపరీక్షలు జరుపబడును. ప్రవేశము కొఱకు దిగువ డిప్లామాకోర్సులలో ప్రవేశపరీక్షలు జరుపబడును.

(1) సివిల్ ఇంజనీరింగ్.
(2) ఆటోమోబైల్ ఇంజనీరింగ్.
(3) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్.
(4) మెకానికల్ ఇంజనీరింగ్.

ప్రవేశపరీక్షకు హాజరుకాదలచిన అభ్యర్థులు ది సెక్రెటరీ, స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ & ట్రయినింగ్, డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కార్యాలయం, దావూద్ మంజిల్ "నారాయణగూడా, హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్‌వారికి దరఖాస్తు ఫారములు, ఇతర వివరములకు వ్రాయవలెను. అట్టి వాటికిగాను దరఖాస్తువెంట, స్వంత అడ్రసు కవరు 9"×4" సైజుది రు. 0-50 న. పైసలు విలువగల స్టాంపులు అంటించి జతపరచవలెను.

ఈ ప్రవేశపరీక్షకు దరఖాస్తులు పంపుటకు ఆఖరుతేది 1-11-1958

సెక్రెటరి
స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ & ట్రయినింగ్.

చిట్ టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు- ఆంధ్ర ప్రదేశ్

గుంటూరు మెడికలు కాలేజీ కాంపౌండులో "సమావేశము మరియు- పరీక్షల మందిరము"ను కట్టుటకు సీలువేసిన టెండర్లు శ్రీ విజయవాడ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరువారిచే, వారి ఆఫీసులో ది. 25-11-58 తేదీన సా. గం. 4 ల వరకూ తీసుకొనబడును. అవసరమైన వివరములను శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు వారికి దరఖాస్తుచేసి తెలుసుకొనగలరు

కాంట్రాక్టు వివరము	ఎల్. ఎస్.
టెండరు షెడ్యూల్సు ఖరీదు	రూ. 10.20 న. పై.
ప్రథమ ధరావత్తు	రూ. 7 000
అదనపు ధరావత్తు	రూ. 7,000
టెండరు డాక్యుమెంట్లకు ఆఖరు తేదీ	18-11-58

సి. కృష్ణారెడ్డి
సూపరింటెండింగ్ ఇంజనీరు, విజయవాడ సర్కిల్.

వివాహితులకు మాత్రమే

84 చిత్రములతో గల కాశ్మీరి శాస్త్రము

ప్రకటన ద్వారా తెలియ జేయుటకు వీలు కానట్టి విషయములు ఎన్నోకలవు మాకాశ్మీరి శాస్త్రమువల్ల పాఠకులు వివరముగా పూర్తి విషయములు తెలుసుకొనుటకు మంచి అవకాశము లభించును. ప్రస్తుతము మార్కెట్‌లో ధర రు. 4/-

పడక యింటి పటములు

అనేక రకముల పడక యింటి చిత్రములు, ఇతర రహస్యముల తెలుసుకొన దలచే యెడల నేడే ఆర్డరు పంపండి.

25 గల సెట్టుకు రు. 6/-
శాంపిల్ సెట్టు 12 కు రు. 9/50.

PARIS ART HOUSE (Sec. 105)
Durgiana. AMRITSAR.

భారత దేశానికి ఏప్రమాదమూ లేదు

ప్రజాస్వామ్యంలో నమ్మకమున్నంతవరకు సైనిక పరిపాలనలను గూర్చి భయపడ నక్కరలేదని శ్రీకొత్త రఘురామయ్య

గుంటూరు, అక్టోబర్ 19

పాకిస్తాన్ వంటి పరిసర దేశాల్లో ఎటువంటి పరిస్థితులు ఏర్పడినప్పటికీ భారతదేశానికేమీ ప్రమాదం లేదని కేంద్రరక్షణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీకొత్తరఘురామయ్య అన్నారు.

ప్రజలకు ప్రజాస్వామ్యంలో నమ్మకమున్నంత కాలం మార్షల్ లా ప్రవేశపెడ్తారేమోనన్న భయం అనవసరమని ఆయన తెలిపారు.

శ్రీరఘురామయ్య ఎన్. కాలేజి విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రస్తుత పరిపాలనక్రింద ప్రజలు సురక్షితంగా దినాలు గడుపుతున్నారనీ సైనిక పరిపాలనవంటి పరిస్థితుల్ని ఎదుర్కోవలసినదుర్గతి పట్టకపోవడం ఒక అదృష్టమేననీ వివరించారు.

సామ్యవాదరీతి వ్యవస్థా నిర్మాణాన్ని ఆశించిపనిచేస్తున్న దేశం ఒక్క భారతదేశమేనని ఆయన ఉద్ఘాటించారు పైగా ప్రజాస్వామ్య పద్ధతులతో రక్తపాతంలేకుండా విప్లవం సాధించబూనడం విశేషమని కూడా ఆయనఅన్నారు.

వెనుకబడిన దేశము ఏదైనాగాని ఆర్థిక సహాయం లేకుండా తేరుకోజాలదనీ అంతమాత్రాన ఇండియా

పై, ఏ. ఫజల్ భాయ్ విదేశ పర్యటన

బొంబాయి, అక్టో 19

బొంబాయిలోని జనరల్ రేడియో-అప్లయన్సెస్ ప్రయివేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు. పై ఏ. ఫజల్ భాయ్ మధ్యప్రాచ్య. ఐరోపా దేశాల పర్యటనకై బయలుదేరి వెళ్ళారు.

మన దేశంలో తయారవుతున్న క్లీర్ టోన్- డొమెస్టిక్ ప్రొడక్ట్సుకు, ఎగుమతి అవకాశాల్ని పరిశీలించడానికి ఆయన విదేశీ పర్యటన ఉద్దేశించబడింది. వెళ్లేస్తుడాయన బహరైన్, కువైత్, బాస్రా, బాగ్దాద్, డెమాస్కస్, బైరోల్లో అగి ప్రిటన్ వెళ్ళి తిరిగి వచ్చేప్పుడు జెడ్డా, బీరుట్, టెహరాన్‌లలో ఆగుతారు.

క్లిర్టన్ సంస్థ వాటర్ హీటర్లు వాటర్ బాయిలర్లు, ఎలక్ట్రిక్ గడియారాలు. ఆంప్లిఫయర్లు, మైక్రోఫోన్లు, లైటింగ్ ట్యూబులు, ఉకువ మడత కుర్చీలు మున్నగు అనేకవస్తువులు తయారు చేస్తుంది

పాకిస్తాన్ లో భూ సంస్కరణల కమిషన్

కాశ్మీర్ వ్యవహారాల సలహాదారు పదవిరద్దు

కరాచీ, అక్టో 19

పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న భూసంస్కరణల కమిషన్‌ను ఏర్పాటుచేస్తూ ఒక ప్రకటన చేసింది. పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ అధ్యక్షతన నిర్వహింపబడే యీ కమిషన్‌లో 7 గురు సభ్యులుంటారు.

సాధ్యమైనంత త్వరలో నివేదిక సమర్పించాల్సిందిగా పాకిస్తాన్ భూసంస్కరణల కమిషన్‌కు ఆదేశం ఇవ్వబడింది.

భూమి యాజమాన్యం, కౌలుదారీ విధానం, అధికోత్పత్తి, రక్షిత కౌలు పద్ధతి

జాగ్రత్త! సకలును చూచి మోసపోవద్దు
సరియైన అసలు గుర్తులను చూచి కొనండి

★ ★ ★

త్రీ స్టార్స్ క్వీన్ బ్రాండి

తయారు చేయువారు దశరథ్ అండ్ కో, మైసూరు

మీరు కొనేముందు ముఖ్యమగు మూడు విషయములను గమనించండి.

సీసా మూతపై దశరథ్ అండ్ కో అండ్ ఇరానిమైసూరు

లెల్లని లేబిలుపై నలుపు మరియు బంగారు రంగుగల అక్షరములు.

తయారు చేయువారు
దశరథ్ అండ్ కో, మైసూరు
DASARATH & Co., MYSORE

అన్ని బ్రాండి దుకాణములలో దొరకును

" కె. యి. డబ్ల్యూ "

డాడ్జ్ ట్రక్కులు

డీసెల్ లేక పెట్రోల్ ఇంజనులతో అమర్చబడినవి.

165" వీల్ బేస్, 18,500 పౌన్లు: గ్రాస్ వెహికల్ బరువు
పేలోడ్ : 5 టన్నులు.



* సెమి ఫార్వర్డ్ కంట్రోల్.
* ప్రథమములో తక్కువ ధర.
* నడుపుటలో పొదుపు.
* నిర్వహించుట, సర్వీసు సులభము.
* అమ్మకము చేసిన తరువాత కూడా సర్వీసు చేయును.
* మార్కెట్‌లో చాలా తక్కువ డీసెల్ పవర్ ట్రక్కు.
* వాయిదాల అమ్మకపు పద్ధతి ఏర్పాటు చేయబడును.

సంప్రదించండి:

బాంబే సైకిల్ & మోటార్ ఏజన్సీ లిమిటెడ్.

గిన్‌వాల బిల్డింగ్స్,

మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.

ఫోన్ నెం: 6891.

(Saba)

FOR

Printers' Requisites Such as:

Paper Cutting Machine, Proof Press, Hard Press, Perforating Machine, Lead and Rule Cutters, Die Stamping Machine.

and Such other Materials

Manufacturers of

Printing Machine Parts Accessories & General Engineers.

Contact :



MOHAN INDUSTRIES (Regd)
470, Thiruvothiyur High Road, Madras—21, S. India.

పెట్రోలియం పరిశ్రమలో మెట్రిక్ పద్ధతి

1960 ఏప్రిల్‌నుంచి అమలుపరచడానికి తాత్కాలిక నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టో 19

భారతదేశంలోని పెట్రోలియంపరిశ్రమలో మెట్రికుపద్ధతిని 1960ఏప్రిల్ 1టవ తేదినుంచి ప్రవేశపెట్టాలని యీవాళ ఇక్కడ జరిగిన కేంద్ర వాణిజ్యపరిశ్రమల మంత్రిత్వశాఖ ప్రతినిధులు, పెట్రోలియం పరిశ్రమ ప్రతినిధుల సమావేశంలో తాత్కాలికంగా నిర్ణయించారు.

పెట్రోలియం పరిశ్రమకు సంబంధించిన అమ్మకాలు, టెండర్లు, ఇన్‌వాయిసులతో సహా అన్ని లావాదేవీలకు మెట్రికుపద్ధతి తూనికలు కొలతలు ఆ తేదినుంచి అమలులోకి వస్తాయి. అన్నిమీటర్లు, తూనిక యంత్రాలు, కొలతలు, తూనికలు, మెట్రికు యూనిట్లలోనే వుంటాయి. మెట్రికు యూనిట్లలో పేర్కొనబడిన వీలైనంత సరుకు పట్టేందుకు వీలుగా బంగీలు తయారు చేస్తారు- అక్కౌంట్ల పద్ధతి పూర్తిగా మెట్రికు యూనిట్ల లోనే నిర్వహిస్తారు.

ఈ మార్పు 1963 జనవరి 1టవ తేదీ నుంచీ అమలులోకి రాగలదని యీ పరిశ్రమ ప్రతినిధులు లోగడ సూచించారు. రైల్వేలు, కేంద్ర రెవిన్యూ బోర్డులతో తమకు లావాదేవీలున్నందున, వాటితోపాటుగా ఈ మార్పును ప్రవేశపెట్టడానికి అంగీకరిస్తున్నామని ఈరోజు సమావేశంలో వారు తెలియజేశారు. రైల్వేలు మెట్రికు పద్ధతిని 1960 ఏప్రిల్ 1నుంచీ అమలు పరచడానికి నిర్ణయించారు. కేంద్ర రెవిన్యూబోర్డు ఆ రోజునుంచి యీ మార్పు చేయడానికి తలపెట్టింది.

పెట్రోలియం పరిశ్రమవారు యీ లోగా యీ మార్పుకవసరమైన ప్రాథమిక చర్యలను తీసుకుంటారు. దేశంలో లభ్యంగాని డిస్పెన్సింగు పంపుల వంటి పరికరాలను తెప్పించుకోడానికి విదేశద్రవ్యం లభించేట్లు చేయాలనీ రైల్వేలు, కేంద్ర రెవిన్యూ బోర్డు 1960 ఏప్రిల్ 1వ తేదీన తప్పక మెట్రికు పద్ధతిని ప్రవేశపెట్టాలనీ పరిశ్రమ యొక్క ప్రతినిధులుకోరారు. ప్రస్తుత విదేశద్రవ్యపరిస్థితి చాలా క్లిష్టంగా వున్నదనీ, వీలయినంతవరకూ వారి అవసరాలను తీర్చడానికి కృషిచేయగలమనీ వారికి తెలియచేయబడింది.

ఈ మార్పుకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వసంస్థలు, మునిసిపాలిటీలతోను సంబంధాలు ఏర్పరుచుకోడానికి యీ సమావేశం ఒక సలహా సంఘాన్ని నెలకొల్పింది.

కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ జాయింటు కార్యదర్శి శ్రీ కె. వి. వెంకటచలం సమావేశం మొదట్లో మాట్లాడుతూ మెట్రికు పద్ధతి అమలులో మొదటిదశ యిదివరకే ప్రారంభమైనదనీ, దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధానస్థానంగల పెట్రోలియం పరిశ్రమ మెట్రికుపద్ధతి అమలు సందర్భంలో తన కార్య కలాపాలను వివిధప్రభుత్వ సంస్థల కార్యకలాపాలతో సమన్వయం కుదుర్చుకుని పని చేయాలనీ చెప్పారు.

మెట్రికుపద్ధతి కొలతలను, తూనికలను ప్రవేశపెట్టడానికి అవసరమైన యంత్రాన్ని అనేకరాష్ట్రాలు నెలకొల్పాయనీ, మిగిలిన రాష్ట్రాలు నెలకొల్పుతున్నాయనీ కూడా శ్రీ వెంకటచలం వెల్లడించారు.

మూడు ప్రముఖ చమురు పంపిణీ సంస్థలు, తైలశుద్ధి కర్మాగారాలు, అస్సాం ఆయిల్ కంపెనీల ప్రతినిధులు ఉక్కు, గనులు, ఇంధనాలు మంత్రిత్వశాఖ రక్షణ, రవాణా, రైల్వేలు, వర్క్సు, గృహాలు సప్లయిల మంత్రిత్వశాఖల ప్రతినిధులు భారత ప్రమాణీకరణ సంస్థ ప్రతినిధులు యీ సమావేశానికి హాజరయినారు.

పయొనీర్ ప్రయోగం ఆధునిక విజ్ఞానశాస్త్రానికి ఘనవిజయం

నెహ్రూ, ఇండియా, జపాన్ శాస్త్రవేత్తల ప్రశంస

న్యూఢిల్లీ, అక్టో 19

అమెరికా పయొనీర్ రాకెట్‌ను పరాంతరిక్షంలోకి ప్రయోగించటం ఆధునికవిజ్ఞానశాస్త్రానికి 'ఘనవిజయం' అని భారత ప్రధాన మంత్రి నెహ్రూ ప్రశంసించారు.

ఆదివారంనాడు ఢిల్లీలో పత్రికా విలేఖరుల సమావేశంలో శ్రీ నెహ్రూ పయొనీర్‌ను "పంపటమే మరొక గొప్ప విజయం. ఇంకా ఇటువంటివి ఎన్నో జరుగగల వనటంలో సందేహం లేదు" అన్నారు.

భారత శాస్త్రజ్ఞుల ప్రశంసలు

పరాంతరిక్షంలో దాదాపు 80 వేల మైళ్ళ ఎత్తుకు వెళ్ళిన చంద్రమండల రాకెట్ ప్రయోగాన్ని ప్రశంసించుటలో ప్రధానమంత్రితోపాటు బొంబాయి లోని భారతశాస్త్రజ్ఞులు కూడా చేరారు.

శ్రీ ఎ.ఎస్. రావు

భారత అణుశక్తికమిషన్‌డిప్యూటీ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ శ్రీ ఎ.ఎస్. రావు ఈప్రయోగం "విజ్ఞాన శాస్త్రానికి ఘనమయిన విజయం... గ్రహాంతర యానానికి మానవుడుచేసే ప్రయత్నాలలో ఇది మరొక మెట్టు ఎక్కటమేనని ఖచ్చితంగా చెప్పవచ్చును" అన్నారు.

డా॥ గాంధీ

బొంబాయి సైన్సు ఇన్‌స్టిట్యూటులో భౌతిక శాస్త్ర శాఖాధ్యక్షుడు డా॥ కె.ఎం. గాంధీ యీ పయొనీర్ రాకెటు ప్రయోగం అంతరిక్షాన్వేషణలో మరొక ముఖ్యవిజయమన్నారు

ఈ రాకెటు చంద్రమండలానికి చేరుకోకపోయినప్పటికి "విశ్వ (కాస్మిక్) కిరణ ప్రసారం, అంతరిక్ష వాతావరణం, మీట్యోరైటుపాతం వంటి వాటిని గురించి ఇది చాల విలువయిన సరికొత్తసమాచారం ఇస్తుంది" అన్నారాయన. అమెరికా శాస్త్రజ్ఞులుఅనతి కాలంలోనే చంద్రమండలానికి జయప్రదంగా రాకెటునుపంపగలరని డా॥ గాంధీ నమ్మకం.

మలూర్కర్

బొంబాయిలోగల కొలాబా గ్రహవేధశాల డైరెక్టర్ ఎస్.ఎల్. మలూర్కర్ "భూతల వాయు మండలానికి వెలుపల చంద్రమండల పరిసరాలలోనూ ఉండే అయస్కాంతక్షేత్రాల పరిశీలనపట్ల మాకు ఆసక్తి ఉన్నది. అమెరికా చేసిన ఈప్రయోగం, అంతరిక్షాన్వేషణకు పనికివచ్చే పద్ధతులను రూపొందించటంలోనూ అటుపైన చంద్రగోళ రహస్యాలను ఛేదించటంలోనూ పెద్దపురోగమనం అనవచ్చును" అన్నారు. ఈయన అంతర్జాతీయ భూభౌతిక విజ్ఞాన సంఘం భారతీయశాఖ సభ్యుడు కూడాను.

డా॥ నాగ్

కలకత్తాలో ప్రముఖ భారత పదార్థ విజ్ఞానశాస్త్రవేత్తల్లో ఒకరైన డా॥ బి. డి. నాగ్ పయొనీర్ ప్రయోగం "విజ్ఞాన, సాంకేతిక శాస్త్ర రంగాలలో గొప్ప విజయం" అని నుడివారు:

కలకత్తా విశ్వవిద్యాలయంలో అణుపదార్థ విజ్ఞానశాస్త్రసంస్థడైరెక్టరుఅగుడా॥ నాగ్ ఇంకాఇట్లాఅన్నారు. "పయొనీర్ చంద్రమండలానికి అనుకున్నంత చేరువకపోలేదనే విషయం పెద్దగా పట్టించుకోనక్కర్లేదు. అది, ఉద్దేశించిన మార్గానికి చాల చేరువగా పయనించి చంద్రగోళం గురించి తెలుసుకోవాలన్న మనకోరికలు నిజంకాగలవని భావించే అవకాశం కలిగించింది.

జపాన్ శాస్త్రజ్ఞులు

ఇక జపాన్‌లో, టోక్యో విశ్వవిద్యాలయపు రాకెట్ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ హిదీయో ఇతోకావా ఈ చరిత్రాత్మకప్రయోగంవల్ల చంద్రమండలంగురించిన మానవుడుకంటున్న కలలు నిజమయ్యే అవకాశాన్ని పెంచిందన్నారు.

మసాహిసా తొరాదో

టోక్యో ఖగోళ గ్రహ వేధశాలకు చెందిన మసాహిసా తొరాదో, అమెరికన్ శాస్త్రవేత్తల ఈ "నూతన యుగ నిర్మాణ కృషి" ఒక చంద్రమండల పరిశీలనకే గాక ఇతర గ్రహాల పరిశీలనకు సైతం నూతనఅవకాశాలు ఏర్పరిచిందన్నారు.

హిద్యో హిరోసీ

టోక్యో ఎస్ట్రనామికల్ అబ్జర్వేటరీకి చెందిన హిద్యో హిరోసీ అమెరికా ఈ చంద్రమండల లక్షిత రాకెట్‌ను ప్రయోగించటం, "విజ్ఞాన శాస్త్ర చరిత్రలో గొప్ప ప్రాముఖ్యం గల సంఘటన. "సిద్ధాంత రీత్యానేమి, ఆచరణ రీత్యానేమి భూమికి కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగించటంకంటే చంద్రగ్రహానికి ఉపగ్రహాన్ని ప్రయోగించటం ఎంతో కష్టమైనపని" అన్నారాయన.

పయొనీర్ అంతరిక్ష యుగాన్ని మనకు మరొక అడుగు చేరువకు తీసుకువచ్చిందన్నారు శ్రీ హిరోసీ.

లేఖావళి

మేడ్చల్ అభివృద్ధి ఆవశ్యకత

ఆర్యా!

మేడ్చల్ గ్రామము తాలూకా కేంద్రముగనుండి డెవలప్ మెంట్ బ్లాక్ పంచాయతి సమితిఅంబర్‌పేట్ శిక్షణా కేంద్రము, జిల్లా ఉపాధ్యాయుల బేసిక్ పాఠశాల పారిశ్రామిక శిక్షణాలయము, పెక్కు ప్రభుత్వ కార్యాలయములు, ప్రజాసంస్థల ద్వారా దినదినము అభివృద్ధి చెందుచున్నను, పౌరులకు సౌకర్యములు లోపభూయిష్టముగనున్నవి వివిధప్రభుత్వశాఖలు వీనిని పరిశీలించి మేడ్చల్ గ్రామమునకు అదనపు సౌకర్యములు కలుగచేయవలసెడి బాధ్యత యెంతయోయున్నది.

నిర్మల్, నిజామాబాదు రోడ్డు మార్గములోనున్న మేడ్‌చల్ కుప్యాసింజర్ల సంఖ్య అత్యధికముగా పెరుగుచున్నందున, హైదరాబాద్‌నుంచి తూప్రానుకు ప్రత్యేకబస్ వేయవలసిన అవసరముఉన్నది హైదరాబాదు నుండియు, రాణిగంజినుండి ఒకేఛార్జి వసూలుచేయుట మిక్కిలి అక్రమము మేడ్చల్ గ్రామమువద్దనున్న కండ్లకొయ్యకు ఛార్జి 0–11–0 మేడ్చల్‌కు 0–14–0 ఈలోపమును రోడ్డుట్రాన్సుపోర్టుశాఖ సవరింపవలెను. పెచ్చుచున్న రైల్వే ప్రయాణీకుల అవసరముల దృష్ట్యా, మేడ్చల్‌కు ఉదయము 10 గంటలకు చేరునటుల బొలారం నుండి ఒక సుబర్బన్ ట్రైను రైల్వేశాఖ పొడిగింపవలెను.

ప్రభుత్వ బేసిక్‌శిక్షణాపాఠశాలలో యిటీవల పూర్తిఅయిన క్రొత్తభవనములు కంట్రాక్టర్లచే మిక్కిలి లోపభూయిష్టముగ నిర్మింపబడినవి. అస్‌బెస్టాస్ షీట్లు వడగండ్ల వానవచ్చిన నిలువనేరవు. గుట్టలప్రదేశము కావున రాత్రి మిక్కిలి శీతలము, పగలు మిక్కిలి ఉష్ణముండుటచే అందువసించు ఉపాధ్యాయ విద్యార్థులు వ్యాధులకు గురియగుచున్నారు.

చౌకబారు కట్టెలను పైదూలములుగఉపయోగించుటచే చదలుపట్టుట, పేళ్ళు విడిపోవుట జరుగుచున్నవి. వానాకాలములో అన్నివైపులనుండి లోనికి వర్షపునీరు ప్రవహించుచున్నది మరికొన్ని క్రొత్త బిల్డింగులు సుమారు లక్షన్నర రూపాయల వ్యయముతో కట్టుటకు ప్రభుత్వము కంట్రాక్టు యిచ్చినది. అస్‌బెస్టాస్ షీట్లు నిరుపయోగము కాబట్టి శాశ్వతముగ పనికి వచ్చే మాదిరి బ్లాక్ డెవలప్‌మెంట్ వారికిటీవల కట్టబడిన పక్కా బిల్డింగుల పద్ధతిని నిర్మించునటుల పబ్లిక్ వర్క్సు శాఖ తగుజాగ్రత్త తీసికొనకపోవడంవలన ప్రభుత్వ వ్యయము నష్టదాయకము కాగలదు.

చెఱువు కట్టకింద రోడ్డు నిర్మాణమునకు రైతుల వద్దనుండి తీసికొనిన భూములకు ప్రతిఫలము ప్రభుత్వము వెంటనే మంజూరు చేసిన రైతులు వేరొకచోట భూములను కొని వ్యవసాయము చేసికొనగలరు.

1956–57 లో ఖరీఫు పంటలు పాడవుటచేత ప్రభుత్వము పన్నుల వసూలు ఆపుచేసెను. ఇప్పుడు అధిక వర్షాలవలన పునాస పంటలు పోయి నవి. 57–58 సంవత్సరము శిస్తు చెల్లించుటకే రైతులకు కష్టముగ నున్నది. 57–58 పన్నుల వసూలు ప్రస్తుతము ఆపుచేయవలెనని ప్రభుత్వము నర్థించుచున్నాను. ఇట్లు

యల్. జగదీశ్వరయ్య.
కార్యదర్శి. మండల్ కాంగ్రెస్, మేడ్చల్

అంబరు చరఖా విద్యాలయం

కర్నూలు, అక్టో 19

కర్నూలు జిల్లా యెమ్మిగనూరు గ్రామములో 17-11-58 వ తేదీన ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ ఆధ్వర్యమున అంబరు చరఖా విద్యాలయం 8 వ వర్గము ప్రారంభించబడును.

60 మంది అభ్యర్థులు మాత్రమే చేర్చుకొనబడుదురు. విద్యాలయములో శిక్షణ పొందిన ఆరు నెలల అంతమున చివరి పరీక్ష జరుపబడును. ఆ పిమ్మట విద్యార్థులు వివిధ అంబరు శిక్షణాలయములకు ఇన్‌స్ట్రక్టర్ల ట్రెయినింగు నిమిత్తం మూడు నెలలు పంపబడుదురు. మొత్తము శిక్షణ కాలము తొమ్మిది మాసములు.

అగతమని నిర్ణయింపబడినవారిక్కి నెలకి రు. 40 స్టైయిపండు ఈయబడును. అభ్యర్థులు 18 సంవత్సరములు దాటిన వయస్సుగల్గి, దృఢకాయులై యుండవలెను. బేసిక్ స్కూలులో శిక్షణ పూర్తిచేసి ఉత్తీర్ణులై యుండవలెను. లేదా స్కూలు పైనలు లేక అంతకు సమానమగు విద్యార్హత కలిగియుండవలెను.

దరఖాస్తులు యీ నెల 25 వ తేదీలోగా చేరునట్లు డివిజనల్ ఆఫీసరు ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ కాడి పతి వారికి పంపవలెను.

అణ్వాయుధ పరీక్షలపై జెనీవా సమావేశం

జయప్రద మొనరించాలని అమెరికా పట్టుదల

ఐక్యరాజ్య సమితి, అక్టో 17

అణ్వాయుధ పరీక్షల నిలుపుదల విషయమై జెనీవాలో జరుగబోయేసంప్రతింపులు జయప్రదమయ్యేటట్టు చేయాలని అమెరికా పట్టుదలతోఉన్నదని అమెరికన్ ప్రతినిధివర్గ ప్రతినిధి ఒకరు నేడు ప్రకటించారు.

అణ్వాయుధ పరీక్షల నిషేధాన్ని తనిఖీ చేయటానికి సాంకేతిక పద్ధతులను ఏర్పాటు చేయవచ్చునంటూ జెనీవాలో అంగీకరించిన శాస్త్రవేత్తల సిఫార్సులను అమెరికా నిరాకరించిందంటూ సోవియట్ రష్యా అన్న విషయాన్ని ఈ ప్రతినిధిగట్టిగా ఖండించారు. ఆ ఒప్పందమే ఈ నెల (అక్టోబరు) 31వ తేదీ జెనీవాలో అంతర్జాతీయ కంట్రోలు విధానం నెలకొల్పే విషయమై సమావేశం జరగటానికి దారితీసింది.

పత్రికల వారికిచ్చిన ప్రకటనలో ప్రతినిధి ఇట్లాఅన్నారు: అణ్వాయుధ పరీక్షల నిలుపుదల విషయమై ఏదైనా ఒప్పందం కుదిరేయెడల దానికి కావలసిన అంతర్జాతీయ కంట్రోలు పద్ధతి వాస్తవంగా నెలకొల్పటానికి జెనీవాలోనే ప్రాతిపదిక ఏర్పడాలి. జెనీవా సంప్రదింపులకు నిపుణుల సిఫార్సులను ప్రాతిపదికగా అంగీకరించటానికి మేము సిద్ధంగా ఉన్నాము. నిపుణులు సిఫార్సులు చేశారు వీటిపైనతరువాతి చర్య తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వ ప్రతినిధులదని అందరికీ తెలిసిందే త్వ సమావేశాన్ని జయప్రద మొనరించాలని అమెరికా పట్టుదలతో ఉన్నది నిపుణుల సిఫార్సులను ఆచరణలో పెడితే ఇది జయప్రదమవుతుందని మాకు నమ్మకం కలిగింది.

అస్పృశ్యతా నివారణా ప్రచారం

కాకినాడ, అక్టో 18

గత ఆదివారం పిఠాపురం తాలూకాలోని చంద్రపాలెం గ్రామంలో తూర్పు గోదావరిజిల్లాహరిజన సేవకసంఘం నాయకత్వమున శ్రీ మర్లపల్లి శాస్త్రి, అస్పృశ్యతానివారణ ప్రచారకులు శ్రీ ఎస్. వి. రత్నం, శ్రీ ఆర్. వి. రత్నం కలిసి గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమం జరిపి, విద్యా ప్రబోధనచేసి సాయంత్రం 5 గంటలకు గ్రామ కంఠమునగల మర్రిచెట్టు వద్దచేరిన 200 మంది సవర్ణ, హరిజనుల చేత సమిష్టి ప్రార్థనలు జరిపించిరి, గ్రామపెద్దలు అందరువ్నా పాల్గొనిరి. శ్రీ విఘ్నేశ్వరుని, రాముని ప్రార్థనల అనంతరం సభ జరిగినది.

శ్రీ రావు సత్యనారాయణ అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ యుతులు మర్లపల్లిశాస్త్రి, ఎస్. వి. రత్నం గాంధీజీ నిర్మాణకార్యక్రమం, అస్పృశ్యతానివారణావశ్యకతను, సర్వోదయం, మద్యనిషేధం, విదేశీవస్తు బహిష్కరణ వగైరాలపై మాట్లాడి సభికులను రంజింప జేసిరి. సభనుండి వచ్చిన అనేకప్రశ్నలకు జవాబిచ్చిరి. గ్రామంలో హరిజన వ్యతిరేకత చాలగలదు. హరిజనులకు సవర్ణులన్న చాలభయము గూడా గలదు. సవర్ణులకు నచ్చజెప్పి చాలవరకు దారికి తీసుకవచ్చిరి.

గ్రామపెద్దలు కూడ చాల విషయములుచెప్పి కాలానుగుణ్యముగా సవర్ణులు హృదయ పరివర్తన నొందనిచే వెనుకబడిపోక తప్పదనిరి. అయినను కొందరు వ్యతిరేకముగనే వుండిరి. కార్యక్రమం మాత్రం ఆగలేదు-జయప్రదముగా జరిగినది,

సభానంతరం శ్రీ రావుసత్యనారాయణయింట సమష్టి విందు జరిగినది. అంతకుముందు ప్రచారకులకు ఆతిథ్యమిచ్చి ప్రచారమునకై పెద్దలను పిలిపించి తోడ్పడిరి. .....

ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార్ సభ అడ్‌హాక్ కమిటి ప్రథమ సమావేశం యీ నెల 22 న చాంపల్లి రోడ్‌పై గల హిందీభవన్‌లో స్పీకర్ శ్రీ అయ్యదేవ కాళేశ్వరరావుచే జరుగుతుంది.

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్నారు.
ఇంతవరకు చూడనట్టి మహత్తర కథావస్తువని ప్రేక్షకుల అభిప్రాయములు వెలిబుచ్చుచున్నారు.

ఆర్. ఆర్. పిక్చర్స్

* కార్తవరాయని కథ *
[తెలుగు]

తారాగణం:- ఎన్. టి. రామారావు, సావిత్రి, రమణారెడ్డి, ముక్కామల, కన్నాంబ, రాజనాల, ఇ. వి. సరోజ, బాలకృష్ణ, సురభిబాలసరస్వతి, గిరిజ.

స్టుడియో: వాహిని. దర్శకత్వం: రామన్న.

ఒకే పర్యాయము:-

ప్రభాత్ హైదరాబాద్. అలంకార్ సికింద్రాబాద్
మరియు లక్ష్మి వరంగల్.

ప్రతిరోజు 3 ఆటలు:- 2-30, 6-0, 9-30 గం॥
కర్నాటక్ ఫిల్మ్స్ విడుదల.

(Trupix)

కుమన్‌పర్వతముల ప్రకృతిశోభ చూచి ఆనందించండి.

"మధుమతి"

10 వ వారము

జమ్ ఆంద్ & ప్యారడైజ్
హైదరాబాద్. సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు : 3-15, 6-15, 9-30 గం॥
ప్రారంభము నుండి తప్పక చూడండి.

(Cima) రషిద్ మెహతా అండ్ కంపెని విడుదల.

విజయవంతమైన 4 వ సంయుక్త వారము.

అత్త అధికారమ్ము- మెత్తనైపోయి కోడలి సాధింపు- కొండంతపెరిగె
విసిగి యా అత్తమ్మ- వేరొక్క పంచ చేరుకొనె తాయాం- పోరుపడలేక

అనుపమ చిత్రం

అత్తా ఒకే ఇంటి కోడలే !...

తా॥ జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, పెరుమాళ్ళు, గిరిజ, హేమలత, శ్రమీల, సూర్యకాంతం, చదలవాడ, కుటుంబరావు మరియు సీత.

నిర్మాత, దర్శకుడు:- తిలక్

సాగర్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 2-15, 6-00, 9-30 గం॥
అక్టోబర్ 20నుండి 22 వరకు ప్రతిరోజు సా॥ 2-15 గం॥ మ్యాటినీ.

రాజరాజేశ్వరి - వరంగల్.

[Cima] పూర్ణా రిలీజ్.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

ప్రకటన

ప్రెసిడెంట్ డాగ్ లవర్స్‌క్లబ్‌నుండి వచ్చిన అనేక ప్రాతినిధ్యములు మరియు లోకసభ ప్రత్యేక కమిటీ రిపోర్టులపై హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తీర్మానించిన ప్రకారము హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ హద్దులలో కుక్కల నిర్మూలన గురించి దిగువ ప్రకటన వెలువరించనైనది.

1955 హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషను చట్టము. (20) క్లాసులోని 115 సెక్షన్ ప్రకారము కమీషనర్ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషనులో చేర్చబడిన కుక్కలనన్నింటిని ఇందుమూలమున ప్రజలకు తెలియజేయునదేమనగా, మున్సిపల్ కార్పొరేషనుచే ఇవ్వబడిన రిజిస్ట్రేషను ప్లేట్లు గల మెడపట్టీలు లేనట్టివి, అనధికారికముగా యున్నట్టి కుక్కలకు స్వాధీనదారులు లేనట్లుగా పరిగణించి అట్టి వాటిని, చుడిబజారులోగల మున్సిపల్ కాథల్ ఛాంబర్స్‌లో ఎంక్లోజ్‌కొయ్యషనద్వారా చంపివేయబడుతాయి.

ఈప్రకటన 1958 నవంబరు 3 వ తేదీనుండి ప్రవేశపెట్టబడును.

సి.ఎస్. శాస్త్రి, ఐ.ఎ.ఎస్.
కమీషనర్, హైద్రాబాద్.
మున్సిపల్ కార్పొరేషన్.

నేటి రాత్రి నేటి రాత్రి

సోహరాబ్ మోడి ఇదివరలో తీసిన "జైలర్" చిత్రముకు సరిక్రొత్త చిత్రము.

మినర్వా ముపిటోన్ వారి

* జైలర్ *

తారలు:- సోహరాబ్ మోడి, గీతాబాలి, అభిభట్టాచార్య, దేశిఇరాని, కామినీకౌషల్ మరియు ప్రతిమాదేవి.

దర్శకత్వం: సోహరాబ్ మోడి. సంగీతం: మదన్ మోహన్,

ప్యాలెస్ హైద్రాబాద్. కమల్ హైద్రాబాద్.

అజంతా - సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30; 6-30; 9-30 గం.

సెలెకు పిక్చర్స్ సర్క్యూట్ విడుదల.

(Trupix)

గమనింపతగినవి

గుజ్జా బుచ్చయ్యగారి వెంకటేశం కమిషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైద్రాబాదు, అక్టో 18

.20 క్వింటాళ్లకు. పల్లాఒక్కంటికి

పొడ్డుబియ్యం	56-8-0	59-8-0
నెంబర్లు	58-0-0	62-8-0
సాంబర్లు	66-0-0	70-0-0
మూకలు	34-0-0	45-0-0
వరంగల్ సాం॥	69-0-0	73-0-0
కందులు పెద్దవి	68-0-0	62-4-0
కందులు చిన్నవి	60-0-0	64-0-0
మినుములు	49-8-0	51-12-0
పెసలు	58-8-0	59-8-0
శెట్లం	45-0-0	51-0-0
పెసర్లు కొ॥	51-0-0	62-14-0
శెట్లకొన్నలు	41-0-0	42-8-0
పప్పు కొన్నలు	84-0-0	85-0-0
మిరపకాయలు	190-0-0	255-0-0
పసుపు	58-0-0	60-0-0
పుల్లిగడ్డ కొ॥	14-0-0	29-7-0
చింతపండు కొ॥	60-0-0	71-0-0
నల్లవులువలు	51-4-0	55-4-0
తెల్లనువ్వులు	100-0-0	110-0-0
సద్దలు	35-0-0	36-0-0
బోధన్ శక్కర (సం॥18)		105-8-0
పెద్దకందిపప్పు	90-0-0	95-0-0
చిన్నకందిపప్పు	80-0-0	88-0-0
సెనగపప్పు	73-0-0	74-0-0
పెసరపప్పు	88-0-0	91-0-0
మినపపప్పు	72-0-0	74-0-0
లంకపిండి	72-0-0	78-0-0
తనుదాలు	64-0-0	64-8-0
యేరనువ్వులు		94-8-0
ఇలాతి కయచిన్నది	55-0-0	60-0-0
18 శేర్ల మణుగు		
జల్లం	7-8-0	8-0-0
పొల్లిగడ్డ	12-0-0	13-8-0
పల్కి నూనె	18-0-0	
ఆముగడ్డలు	6-8-0	

పరిపకారము యీరోజు యినచు దరలును వ్రాయించినాము గిట్టుబాటు సరుకుబు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

సిటీ కళాశాల తెలుగు సారస్వత సమితి

హైద్రాబాద్, అక్టోబర్ 18

సిటీ కళాశాల తెలుగు సారస్వత సమితి ప్రారంభోత్సవం విద్యామంత్రి శ్రీ ఎస్-బి-పి- పట్టాభి రామారావుచే 16వ తేదీ సాయింత్రం జరుపబడింది. ఉపాధ్యక్షులు శ్రీ కె. పురుషోత్తమ రెడ్డి పరిచయ ప్రసంగం కావించారు.

మంత్రి మాట్లాడుతూ తమవిద్యార్థి దశలో తాము ఒక సమితి అధ్యక్షునిగా ఉండేవారమనీ అప్పుడు ఆపదవి అంటే చాల గౌరవమైనదనీ ప్రస్తావిస్తూ ఈ సమితికి సారస్వత సమితి అనే పేరుంటటంవల్ల విద్యార్థులందరు ఆ పేరును సార్థకం చెయ్యాలన్నారు.

తరువాత శ్రీ సి- నారాయణరెడ్డి మాట్లాడుతూ వాఙ్మయప్రారంభాన్ని శ్లోకంగా మారిన ఘట్టాన్ని వర్ణించి చెప్పారు- కళకు శాస్త్రానికి భేదం చెప్పుతూ కళ హృదయమునకు శాస్త్రం మేధస్సుకు సంబంధించినదన్నారు- సౌందర్యం చూపులో ఉన్నదన్నారు- కవికి, శాస్త్రజ్ఞునికి చూపులోనే భేదం ఉంటుందన్నారు.

కార్యదర్శి శ్రీ మురళీ కృష్ణశర్మ నివేదిక చదివి వినిపించారు- ఉప

---

18 వ అద్భుత సంయుక్త వారము

శ్రీ బ్రాడక్షన్స్,

మంచి మనసుకు మంచి రోజులు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, గిరిజ, రాజసులోచన.

రీగల్- హైద్రాబాదు. & రాజేశ్వర్- సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥

అక్టోబర్ 20, 21, 22 తేదీలలో సా॥ 2-30 గం॥ మ్యాటినీ.

రీ వ రోజు: మార్కండేయ- వరంగల్,

3 వ వారము: రామాటాకీస్- కొత్తగూడెం. హనుమాన్-రాయ్‌చూర్,

రాజశ్రీ పిక్చర్స్ రిలీజ్.

(CIMA)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టులో దిగువ పేర్కొన్న పనులు పూర్తి కంట్రాక్టు పద్ధతిపై చేయుటకై సమర్థులైన కంట్రాక్టర్ల వద్ద నుండి టెండర్లు కోరబడుచున్నవి. పనుల వివరాలు:-

వివరాలు	కంట్రాక్టు మొత్తం	టెండరుతో పాటు ధరావత్తు చేయవలసిన బయానా ధనం	టెండర్లు స్వీకరించు తుదిగడువు	పని పూర్తి చేయుటకు కాలపరిమితి
1. మూసీ ఆనకట్ట రెగ్యులేటర్- వెంట్లు- నిర్మించుట	రూ. 5 90 లక్షలు	రూ. 14,750	8-11-58 సా. 4 గం. ల వరకు	మార్కవుట్ తేదీలకు లగాయతు ఆరు నెలలు
2. మూసీ ఆనకట్ట సిఫ్కార్ వెంట్లు నిర్మించుట	6,535 „	16,340	8-11-58 సా. 4 గం ల వరకు	డిటో

టెండరు పత్రములు వగైరా 31-10-58 నుండి 7-11-58 సా. 3 గంటలవరకు నల్గొండ జిల్లా మూసీప్రాజెక్టు, పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి కార్యాలయంలో లభించగలవు.

సం. సూ. ఇంపి. డబ్ల్యు. డి.
తెలంగాణా యిరిగేషన్ ప్రాజెక్టుల సర్కిల్.

బర్మానుండి విత్తనపు బంగాళదుంపల దిగుమతి

న్యూఢిల్లీ, అక్టోబరు 19

1958 అక్టోబరునుంచి 1959 మార్చి వరకు రూపాయి ఖాతాను బర్మా నుండి పరిమిత ప్రమాణంలో విత్తనపు బంగాళ దుంపలను దిగుమతిచేయనివ్వడానికి భారతప్రభుత్వము నిశ్చయించింది. ప్రభుత్వ వాణిజ్య సంస్థద్వారా ఈదిగుమతులు నిర్వహించబడుతాయి.

ప్రభుత్వ వాణిజ్య సంస్థ పంపకం పద్ధతిని చిల్లర అమ్మకాల విధానాన్ని ధరలను నిర్ణయిస్తుంది. ఈపథకములో పాల్గొనగోరే దిగుమతిదార్లు దిగుమతి కోటాల నిర్ణయం నిమిత్తం కలకత్తా, మద్రాసులలోని లైసెన్సింగు అధికారులకు అక్టోబరు 20 వ తేదీలోగా దరఖాస్తులు పంపుకోవాలి.

1954-55, 1955-56, 1956-57 లలో ఏ ఒక సంవత్సరంలో నైనా చేసిన దిగుమతులు ఆధారంగా దిగుమతి కోటాలు నిర్ణయించబడుతాయి.

రాయలసీమలో మంచి పంటలు

హైద్రాబాద్, అక్టో 19

ఈనెల ప్రారంభంలో రాయలసీమలో అధిక వర్షాలుపడి అనేక చెరువులు, రోడ్లు గండ్లుపడినప్పటికీ అదొక వరప్రసాదంగానే పనికి వచ్చిందనీ దాదాపు 50 కోట్ల విలువగల పైర్లు బాగుపడ్డాయని నిన్న శ్రీ పి. తిమ్మారెడ్డి తెలిపారు.

ఆయన వర్షపీడిత ప్రాంతాల్లో పర్యటించి విన్న రాజధాని చేరారు

అనలు వర్షాభావం వల్ల యీ యేడాది రాయలసీమలో పంటలు పండవనే అనుకున్నాంగాని యీ వర్షాలవల్ల రెండోపంటకు కూడా కావలసిన నీరు లభించిందని ఆయన అన్నారు.

కడప, చిత్తూర్ జిల్లాల్లో రోడ్లకు జరిగినన్టం 10 లక్షల వరకూ ఉంటుందనీ చాలా చెరువులు కూడా మరమ్మతు చేయాలనీ ఆయన అన్నారు. (యు. పి. ఐ)

పారిశ్రామిక సహకార సంఘాలు

హైద్రాబాద్, అక్టో 19

పారిశ్రామిక సహకార సంఘాలను సహకార సంఘాల రిజిస్ట్రార్ పర్యవేక్షణనుండి పరిశ్రమలశాఖకు తక్షణమే మార్చడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయం 1956 నుండి ఆలోచనలో ఉంది.

మంచిర్యాల పట్టణ మున్సిపల్ అధ్యక్షుని వ్యవహారం

మంచిర్యాల, అక్టోబర్ 19

మంచిర్యాల పట్టణ మున్సిపల్ కమిటీలోగల 18 గురు సభ్యులనుండి యెనమండుగురు సభ్యులుఅధికసంఖ్యాక్రులు అధ్యక్షునిపై అవిశ్వాసమును పత్రం టించి నోటీసు యిచ్చినారని 8 వ తేదీ గోలకొండ పత్రికలో పడినవార్త నిరాధారమని పేర్కొంటూ మునిసిపల్ కమిటీ అధ్యక్షులు శ్రీఎం. అర్జున రావుఒక లేఖవ్రాశారు. మొత్తం 18 గురుసభ్యులలో యిద్దరు రాజీనామా యిచ్చిన కారణాన ప్రస్తుతము పదియారుగురు సభ్యులున్నారు. అవిశ్వాస తీర్మానము నోటీసులో యేడుగురు మాత్రమే సంతకాలుచేసినారు. వీరిలో యిద్దరు హరిజనసభ్యులు. అవిశ్వాస తీర్మానమని తెలియక సంతకంపెట్టి తర్వాత తెలిసినవెంటనే ఉపసంహరించుకున్నారట. కాగా యెనమండుగురు సభ్యులు విశ్వాసమును ప్రకటించినట్లయినది.

ధాన్యం వర్తకుల సభలో తన ప్రసంగంపై హోంమంత్రి వివరణ

హైద్రాబాద్, అక్టో 16

ఈ మధ్య హైద్రాబాద్‌లో జరిగిన ధాన్యపు వర్తకుల సమావేశాన్ని ప్రారంభిస్తూ తాను కావించిన ప్రసంగంపై వర్తక వర్గాల్లో కొందరు విపరీత వ్యాఖ్యానాలు చేస్తున్నందుకు విచారిస్తూ రాష్ట్ర హోంమంత్రి శ్రీ కొండావెంకట రంగారెడ్డి నేడొక ప్రకటన చేశారు.

ఉస్మాన్‌గంజ్‌లో కొందరువర్తకులు ప్రజలనుండి ధర్మాదాయాన్ని వసూలు చేసి ధర్మాదాయ కమిటీకి అందజేయని సంఘటనలు కొన్నితనకుతెలియవచ్చినందున అలాచేయడం దేశద్రోహమే అవుతుందని తాను పేర్కొన్నానని తానన్నది అలా చేస్తున్న వర్తకులను గురించేగాని అందర్ని గురించి కాదనీ ఆ రిమార్కును తామందరికీ వర్తింపజేసుకొంటే అది పొరబాటే నని శ్రీ కొండావెంకట రంగారెడ్డి తమ ప్రకటనతో వివరించారు.

కార్యదర్శి ఓంప్రకాశ్ కృతజ్ఞతాభివందనములర్పించారు- జనగణమనతో సభ ముగిసింది.

హైద్రాబాద్ హిందీ ప్రేమీ మండలి, హిందీ తరగతులు

హైద్రాబాదు, అక్టో 19

హైదరాబాదు హిందీప్రేమీమండలి సహాయ కార్యదర్శి శ్రీ చిమ్మపూడి వెంకట సుబ్రహ్మణ్యం ఇలా వ్రాస్తున్నారు:

1959 ఫిబ్రవరి నెలలో జరుగబోవు దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి ప్రాథమిక నుండి ప్రవీణ వరకు గల పరీక్షలకు హిందీ ప్రేమీ మండలి కార్యాలయంలో సాయంకాల హిందీ తరగతులు నడుపబడుచున్నవి. ఖైరతాబాదులో ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి ఆఫీసు కెదురుగా నున్న దక్షిణ భారత హిందీప్రచార సభ-ఆంధ్రకార్యాలయంలో కూడ ఆఫీసులలో పని చేయు వారి సౌకర్యముకొఱకు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు 15-10-58- నుండి ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలకు తరగతులు ఏర్పాటు చేయబడినవి మలకపేటలోను, గౌలిగూడలోను స్త్రీలకును పురుషులకును వేర్వేరు, హిందీ తరగతులు జరుపుటకుఏర్పాట్లు జరుగుతున్నవి. వివరము శ్రీ కార్యదర్శి హిందీ ప్రేమీమండలి, మార్వాడీ విద్యాలయం, హష్మత్‌గంజ్, సుల్తాను బజారు, హైదరాబాదుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

ఖమ్మం జిల్లాలో 125 మంది రాజకీయ బాధితులు

ఖమ్మం, అక్టో 18

ఖమ్మంజిల్లా రాజకీయ బాధితుల సంస్థవారు పి. సి- సి- అధ్యక్షునికి ఒక మెమోరాండం అందజేశారు. అందులో రాజకీయ బాధితులుగా ఎన్నబడి సాగుభూములు స్వీకరింపదగినవారు 125 మందిని సూచించారు కూడా.

నేషనల్ సేవింగ్స్

పింఛను చెల్లింపుల కార్యాలయం ఆఫీసరు యిన్‌చార్జి ఒక ప్రకటన చేస్తూ: జాతీయ పొదుపు ఉద్యమ పథకంలో తగినంత మొత్తమును సేకరించవలసిందని తమను కోరారనీ; యిందుకుగాను పింఛనుదార్లు; జాగీరుదార్లు ఉదారంగా విరాళములు యివ్వవలసిందనీ విజ్ఞప్తి చేశారు. తాము ఎంత విరాళంగా యివ్వదలచినదీ తర్వలో తెలియజేస్తే; అవసరమైన ఏర్పాట్లు చేయబడగలవని ఆయన విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

ట్రేడ్ యూనియన్

విజయవాడ, గవర్నర్‌పేటలోని, ఆంధ్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ 1926 సం:పు ట్రేడు యూనియన్ చట్టం క్రింద రిజిస్టరు చేయబడింది. అధ్యక్షుడు శ్రీ ఐ. సత్యనారాయణ; సాధారణ కార్యదర్శి శ్రీ కె. యల్. యన్. శర్మ

హెడ్ లైట్ల పైభాగం మూసివేత

మోటారుల ముందు భాగంలోని హెడ్‌లైట్లపై భాగాలను తెల్లని పేక నల్లని పెయింట్‌తోగానీ, లేక ప్లాస్టిక్ వగైరా కవర్లతోగాని మూసివేయాలని హైద్రాబాబాదు, సికింద్రాబాద్ పోలీసు కమీషనర్ మోటార్ల యజమానులకు తెలియజేశారు, యిందుకొరకు ఈ ప్రకటన జరిగిన 14-10-58 నుండి ఒక నెల రోజులు వ్యవధి యివ్వబడింది, తరువాత కాలంలో యీ మరతును ఉల్లంఘించేయెడల, యజమానిపై చట్టరీత్యా చర్యగైకొనబడగలదు,

అనుబంధకళాశాలల విద్యార్థుల సంఘం

ఏర్పాటు చేయడానికి నిర్ణయం

హైద్రాబాద్, అక్టోబర్ 19

ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణకై అన్ని విద్యార్థి సంఘాల ఫెడరేషన్‌ను నెలకొల్పాలని ఆయా కళాశాలల విద్యార్థి సంఘాల అన్యక్షకార్యదర్శులు సమావేశమైనిర్ణయించారు

సంఘ కన్వీనర్ శ్రీ పి గోవర్ధనరెడ్డి ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. కొత్త సంఘ ఆశయాలను శ్రీ కేశవరావు వివరించారు. నవంబర్ 1వ తేదీన సంఘ ఎన్నికలు జరపాలని నిర్ణయించబడింది. నామినేషన్లను అక్టోబరు 25 లోగా పంపించాలి.

తంతి తపాలాశాఖ డైరెక్టర్ జనరల్

న్యూఢిల్లీ, అక్టో 16

బొంబాయిప్రభుత్వ రిసెర్చ్యాఖ కార్యదర్శిగా పనిచేసిన శ్రీ వి- శంకర్ తంతితపాలా శాఖ డైరెక్టరు జనరల్‌గా పదవిస్వీకరించారు. ఆ పదవిలో యింతవరకూ ఉన్న శ్రీ శంకర్ ప్రసాద్ కేంద్రకాశ్మీర్ వ్యవహారాల శాఖ కార్యదర్శిగా చేరారు-

---

రేడియో

హైద్రాబాద్-ఎ

405.5 మీ (740 కిలోసై)

మంగళవారం, అక్టోబర్ 21

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 7-00 హైద్రాబాద్ బి వలె, 7-15 హైదరాబాదు బి వలె, 7-45 కర్ణాటక సంగీత పాఠము (సీనియర్లకు), 8-00 హైద్రాబాదు బి వలె, 8-15హిం-వా 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 హైద్రాబాదు బి వలె, 1-00 హిందూస్థానీ గాత్ర సంగీతము, 1-30 హైద్రాబాదు బి వలె, 1-50 హైద్రాబాదు బి వలె, 2-00 హైద్రాబాదు బి వలె, 2-10 ఉ-వా, 2-20 శాస్త్రీయసంగీత్ (భ), 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 హైద్రాబాదు బి వలె. 6-15 కన్నడ కార్యక్రమము-దసరా వినోద కార్యక్రమం, 7-00 హైద్రాబాదు బి వలె. 7-15 మరాటీ కార్యక్రమము, 7-30 ప్రసంగము (ఉర్దూ), 7-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-45 హైద్రాబాదు బి వలె, 9-00 హైదరాబాదు బి వలె, 9-15 ఉ-వా, 9-30 రూపకము (ఉర్దూ), 10-00 హిందూస్థానీ గాత్ర సంగీతము, 10-30వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6 30 హైద్రాబాదు ఎ వలె, 7-00 తె-వా, 7-15 టి ఎల్. ప్రసూనాంబ (విజయవాడనుండిరిలే), 7-45 హైద్రాబాదు ఎ వలె, 8-00అం-వా, 8-15 హైద్రాబాద్ ఎ వలె, 8-30 హైద్రాబాదు ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

80 86 మీ (9120 కిలోసై)

మ॥ 12-30 నిలయ విద్వాంసుడు: వీణ, 1-00 హైద్రాబాదు ఎ వలె, 1-30వాద్యగోష్ఠి, 1-50తె-వా, 2-00 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2-20 హైద్రాబాదు ఎ వలె, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60.14 మీ (4968 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు ఎ వలె, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము వి శే షా లేమిటి? శారదరాత్రులు రజనిగేయం వ్యవసాయ గోష్ఠి: ఆధునిక పరికరములు, కుప్పనూర్పులు పరిచయ ప్రసంగము ఎస్.ఎ.పి.ప్రసాద్, ఫిల్మ్ గీతము (భ), "కథలు, గాథలు" ప్రసంగము, పకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము విజయ దశమి రూపకము, 7-30 లలిత్‌సంగీత్ (ఎ-భ) 7-45 భక్తిగీతావళి (ఎ-భ), 8-00 శ్రోతలు కోరిన పాటలు (భ), 8-30 కర్ణాటక సంగీత గోష్ఠి, 9-00అం-వా 9-15 సాహిత్య నందిని, 9-30 హరికథా సప్తాహం" కరికథా కాలక్షేపం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని: దేవీస్తుతి 7-00 తె-వా, 7-15 టి.ఎల్. ప్రసూనాంబ, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా,8-15హిం-వా. 8-30ప్రసార సమాప్తి.

మ॥ 1-00 సుగమ్ సంగీత్ (ఎ-భ), 1 30 ఆల్బెర్ట్ నో బెల్ రూపకము రచన: వింజమూరి శివరామరావు, 1-40హిం-వా, 1-50 తె-వా, 2-00 దీక్షితర్ నవావరణకృతి, 2-20వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 టి.ఎల్- ప్రసూనాంబ, 8-00 పంచరాత్రము భాసుని సంస్కృత నాటకమునకు రేడియో అనుసరణ, 9-00 అం-వా, 9-15 సాహిత్యనందిని బసవరాజు అప్పారావు గేయకవిత, 9-30 హరికథా కాలక్షేపం (హైద్రాబాదు నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఐక్య అరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుని మాస్కో రాక

మాస్కో, అక్టో 19

ఐక్య అరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు మార్షల్ అబ్దుల్ హాకీం అమీర్ నిన్న రష్యాప్రధానికిటాక్రుశ్చేవ్‌తో చర్చల నిమిత్తం మాస్కో వచ్చాడు.

సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్

శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి ఇన్‌ఫర్మేషన్ సెంటర్ ఆఫీసర్ - ఇన్‌ఛార్జిగా నియమింపబడ్డారు.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి

చంద్రయ్య దుకాణం.

పిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 4890

హైద్రాబాదు, అక్టోబరు 18

బంగారం		109-10-0
ఆభరణ చీపులు		110- 4-0
నవరత్న		73- 0-0
వెండి	100 కి	187- 0-0
చిల్లర	తు. 1-కి	1-14-3

మినరల్స్ కావలెను

మీ ప్రాంతమునుండి బేరైట్స్, సోప్‌స్టోన్, గ్రాఫైట్, స్టీటైట్ మేగ్నసైట్ మరియు ఇతర అన్ని విధములైన మినరల్స్ కొనదలచియున్నాము.

నమూనాలు, రేట్లు పంపండి:-

మెసర్స్:- ఇండస్ట్రియల్ మినరల్స్ & కెమికల్స్ కం.

125, నారాయణ్‌దరు వీధి,

బొంబాయి - 3.

ఫోన్: 23675; 71456,

(ఇంగ్లీషులోనే సంప్రదించండి)

గిల్డ్ ఆఫ్ సినీ ఆస్పిరెంట్స్

దిగువ చూపబడిన ప్రకారము తేదీలు పొడిగించబడినవి:-

ఎంట్రీలు & రచనలు I నవంబర్ 1958

(తెలుగు- హిందీ- అరవము- కన్నడము గుజరాతి నాటకములు)

పాటలు: నృత్యములు: కవిసమ్మేళనం 5 వ నవంబర్ 1958

(తెలుగు & హిందీ) ఉరు ముషైర.

ప్రి- సెలక్షనులు :- 20 నవంబర్ 58 మొదలు

ఫైనల్స్:- డిశంబర్ 2 వ వారము

సంప్రదించండి జనరల్ సెక్రెటరి.

కాన్‌రెడిల్ పిజీర్

(నాంపల్లి హైస్కూలు వద్ద)

11-4-48, రెడ్‌హిల్స్, హైద్రాబాద్.

దసరా మరియు దీపావళికి

బెంగుళూరు, బనారస్, గద్వాల్, కంచి, ఇచాల్‌కరంజి, పాపూర్ చీరెలు బ్లౌజు పీసులు, చేనేత మరియు మిల్లు వస్త్రములకొరకు

దయచేయండి

నీలకంఠం బాలకిష్టయ్య

సుల్తాన్ బజార్ (కోఠి గేటు ఎదుట), హైద్రాబాద్.

నవీన స్టాకు గల నూతన షాపు.

(A. A)

నేటి రాత్రి నేటి రాత్రి

ఫిలిమ్‌స్థాన్ వారి

* సంస్కార్ *

ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్నారు.

మహోజ్వల సాంఘికచిత్రమును తెరపై చూచి ఆనందించండి.

తా॥ అమిత, అనంత్ కుమార్, రంజన్, కి॥ శే॥ యాకుబ్, లీలామిశ్ర, బద్రిప్రసాద్, రణ్‌ధీర్, రాజ్‌కిషోర్.

దిల్‌షాద్ హైద్రాబాద్. మినర్వా సికింద్రాబాద్.

రెండు థియేటరులయందు 22 తేదీ వరకు ప్రతిరోజు 3 ఆటలు:- 3-30, 6-30, 9-30 గం॥

రేడియో సిలోన్ నుండి ఆదివారం ఉ॥ 11-30 గం॥ మరియు గురువారం సా॥ 7-30 గం॥ కథ, పాటలు వినండి.

(Cima) ఫిలిమ్ స్థాన్ విడుదల

స్టాండర్డ్

...అత్యుత్తమమైన దేశీయ బ్యాటరీ

* అస్థైన గట్టి రబ్బరు కేసు
* సింథెటిక్ సెపరేటర్లు
* 'స్టాండర్డ్' ఎస్. బి. 56 ఎల్లాయ్ గ్రిడ్
* నవీన సాంకేతిక అంశములు
* క్రొత్త కార్లు మరియు ట్రక్కులలో మొదట చేర్చే ఉపకరణములతో అమర్చబడుతున్నది



ఈ విశేషాంశములు అన్నీ ఉన్నా. ధర హెచ్చు కాదు!

స్టాండర్డ్ పేరుగాంచిన 'పిజి' బ్యాటరీలను మరియు 'మైటెక్స్' సెపరేటర్లను తయారు చేయువారిచే చేయబడే బ్యాటరీ!

స్టాండర్డ్ బ్యాటరీస్ లిమిటెడ్, బొంబాయి

డిస్ట్రిబ్యూటర్లు:-

ఐ. ఎ. ఇ. సి. (హైద్రాబాద్) లిమిటెడ్

బర్మన్ బిల్డింగ్ గన్‌ఫౌండ్రి,

హైద్రాబాద్-(ద)

Edited Printed and Publishedby N. Narotham Reddy M. A for the Golkonda publication Ltd at the Golkonda Press Hyderabad (A.P.)